



# విజయభాను

విజయవాడ, గురువారం 10-08-2017 | VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION | సంపుటి : 10 సంచిక : 68 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పర్యాటకానికి కొత్త ఉత్సాహం

- అరుకులో హెలీ టూరిజం
- కూచిపూడి తర్వాత థింసాకు ప్రాధాన్యత
- లంబసింగి, దల్లాపల్లిలో రిసార్టుల ఏర్పాటుకు కృషి
- ఎకో టూరిజం, ఆర్గానిక్ సేద్యానికి తోడ్పాటునందిస్తాం
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలను ప్రారంభించిన
- గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు



విశాఖపట్నం/అరకు: ప్రకృతి అందాలతో అలరారే అరకును నవ్య అరకుగా నాంది పలికేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్. నరసింహన్ పిలుపునిచ్చారు. బుధవారం అరకులో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రితో పాటు గవర్నరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ అరకు పర్యాటకాభి వృద్ధికి శాశ్వత ప్రాతిపదికన క్రాఫ్ట్ బజార్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. సేంద్రీయ ఎరువులతో పండించే కాఫీ, పసుపు, మిరియా లకు గొప్ప డిమాండ్ వుందని వాటిని ప్రముఖ ఆదాయ వనరులుగా గిరిజనులు మలచుకోవా లన్నారు. ప్రకృతి సంపదలతో గిరిజనులు వున్నారని, గిరిజన ప్రాంతాల్లో వైద్య, విద్య, ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విశాఖ జిల్లా అరుకు ప్రాంతంలో హెలీ టూరిజంను అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ జిల్లా అరకు నియోజకవర్గంలో ప్రభుత్వం తరువాయి 2లో

## మంచి పరిణామాలను స్మరించుకోవాలి

- క్విట్ ఇండియా జరిగి 75 ఏళ్లు
- లోక్‌సభలో ప్రధాని మోదీ



దిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ ఉద్యమాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం జరిగి నేటికి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. జీవితంలో తరువాయి 2లో

## రాజకీయాలకు దూరం కావడం బాధగా ఉంది



హైదరాబాద్: రాజ్యసభలో అర్థవంతమైన చర్చ జరిగేలా సభను నడిపిస్తానని.. దీనికోసం సర్వే పల్లి రాధాకృష్ణన్, హిదయతుల్లా, జాకీర్ హుస్సేన్ సభను నడిపిన తీరును అధ్యయనం చేస్తున్నట్లు ఉప రాష్ట్రపతిగా తరువాయి 2లో



### చైనాలో భారీ భూకంపం

13 మంది మృతి

60 మందికి పైగా గాయాలు

రెక్టర్ స్కేల్‌పై 7గా నమోదు

వార్త 8లో..

### డిప్యూటీ కలెక్టర్‌గా సింధు

గొల్లపూడిలో బాధ్యతల స్వీకరణ

వార్త 8లో..



## సమ్మిళిత అభివృద్ధే ఆర్బీఐ లక్ష్యం



విజయవాడ : దేశంలో సమ్మిళిత అభివృద్ధి సాధించడమే రిజర్వు బ్యాంకు లక్ష్యమని బ్యాంకు ఏజీఎం బాలసుబ్రహ్మణ్యన్ చెప్పారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. దేశంలో అట్టడుగున ఉన్న ప్రజలకు బ్యాంకు రుణాలు అందినప్పుడే నిజమైనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. చిన్న పరిశ్రమలు, రైతుల కోసం ఆర్బీఐ ఎన్నో పథకాలను తీసుకొచ్చిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలో అనేక మందికి బ్యాంకు కార్యాకలాపాలపై అవగాహన లేదని, ఇలాంటి సదస్సుల తరువాయి 2లో




# దళితులకు భూములు అందేలా కృషి



ఒంగోలు : దేవరపల్లి దళితుల భూములు తిరిగి ఎస్సీలకు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజి చెప్పారు. ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా స్థానిక ఎన్నెస్పీ అతిథిగృహంలో బస చేశారు. కలెక్టరు వి.వినయ్ చంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి దేవర పల్లి దళితుల భూముల సమస్యపై చర్చించారు. అనం తరం విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో కాలంగా దేవరపల్లి గ్రామంలో దళితులు సాగు చేసుకుంటున్న 17.2 ఎకరాల భూమిలో ప్రభుత్వ నిధులతో చెరువు తవ్వడం వల్ల అన్యాయం జరిగిందన్నారు. దళితులకు నష్టం జరుగుతుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ గుర్తించి సుమోటోగా కేసును తీసుకొని బాధితులకు న్యాయం చేయ డానికి కృషి చేస్తుందన్నారు. ఈ విషయంపై బాధితులుగాని, రాజకీయ నాయకులు, ఉద్యమకారులు కమిషన్‌కు ఫిర్యాదు చేయలేదని తెలిపారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడంలో కొందరు ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించే యత్నం చేశారన్నారు. కింది స్థాయి అధికారులు తీసుకున్న నిర?యంతో సమస్య ఏర్పడిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌పై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, దేవరపల్లి ఘటనలో ముందుగా స్పందించింది.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భూములు తిరిగి ఇప్పించడానికి నిర?యం తీసుకుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని, అందరికీ రేషన్, కాలనీలో సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. దళితుల సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

కమిషన్ నిర?యం వెలువడే ముందే దళితుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో దళితులపై అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు జరిగినప్పుడు రాజకీయ పార్టీలు లబ్ధి కోసం కాకుండా బాధితులకు న్యాయం జరిగేలా ఉద్యమించాలన్నారు.

## ఘనంగా రాఘవేంద్రస్వామి 346వ ఆరాధనోత్సవాలు

సీ.బెళగల్: మండలంలోని కొత్తకోట గ్రామంలో బుధవారం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో 346వ సంవత్సరపు ఆరోధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు రంగారావు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభిషేక పూజల్లో పాలుపంచుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం సాయంత్రం స్వామివారికి రథోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి... 15 మంది అరెస్టు

పొదిలి : పొదిలి మండలం ఆముదాలపల్లి సమీపంలో చదలగుంట వాగులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై... పొదిలి ఎస్సై ఎస్.సుబ్బారావు సిబ్బందితో దాడి చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. పొదిలి స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ వి.ఎస్.రాంబాబు వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం అందడంతో పది మంది సిబ్బందితో కలసి పేకాట శిబిరంపై ఎస్సై దాడి చేశారన్నారు. మొత్తం పదిహేను మందిని అదుపులోకి తీసుకుని... వారి నుంచి రూ.3,00,600 నగదు, రెండు ద్విచ క్రవాహనాలు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ సుమారు రూ.15 లక్షల వరకు ఉంటుందన్నారు. దర్శి మండలం చందలూరు గ్రామానికి చెందిన గాజుల వెంకటపతి శిబిరానికి నాయకత్వం వహిస్తూ రోజుకో చోట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈయనతో పాటు మరో వ్యక్తి పోలీసులు దాడి చేస్తున్న సమ యంలో పరిగెత్తడంతో కాలు విరిగిందన్నారు. ఆయనను వైద్యం కోసం ఒంగోలుకు తరలించినట్లు చెప్పారు. చీరాల, కందుకూరు, దొనకొండ, దర్శి, ముండ్లమూరు తదితర ప్రాంతాల వారితో పాటు గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన వ్యక్తులు పేకాట కోతముక్కల శిబిరాలకు వస్తున్నారన్నారు. దొరికిన అందరినీ కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో పేకాట శిబిరాలు నిర్వహించినా, మద్యం గొలుసు దుకాణాలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. పేకాటకు అలవాటుపడి అప్పులపాలై కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## చేనేత వస్త్రాలపై అవగాహన పెంచండి



తిరువళ్ళూరు : చేనేత వస్త్రాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని చేనేత వస్త్ర ఉత్పత్తి, విక్రయశాఖాధికారులను ఇన్‌ఛార్జి కలెక్టర్ ముత్తు ఆదేశించారు. నగరంలో మూడవ జాతీయ చేనేత వస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయితీ ధర విక్రయం, ప్రదర్శన ప్రారంభ కార్యక్రమం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ముత్తు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు చేనేత వస్త్రాలవైపు ఆకర్షితుల వుతున్నారని తెలిపారు. కాని గ్రామీణ ప్రాంతవాసుల్లో చైతన్యం రావడం లేదన్నారు. అనంతరం ప్రదర్శనలోని చేనేత వస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో చేనేత వస్త్ర ఉత్పత్తి శాఖ ఏడీ ఆత్మనాభన్, అధికారులు మధుసూధన్, దేవి పద్మజా తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అనే వజ్రాయుధంతో వైకాపాకు బుద్ధి చెప్పండి



నంద్యాల : ఓటు అనే వజ్రాయుధంతో వైకాపాకు బుద్ధి చెప్పాలని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నంది పైపుల సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని సంస్థల ఎండీ సజ్జల శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. దీనికి మంత్రి హాజరై మాట్లాడారు. రూ.వేల కోట్లకు అధిపతి అయిన ఎంపీ ఎస్పీవై రెడ్డి సాధారణ జీవితం గడపడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రజల మేలు కోసం పరితపించే నేతల్లో ఎస్పీవైరెడ్డి ఒకరన్నారు. 18 నెలల పదవి కోసం వైకాపా పోటీ పెట్టడం వారి అనైతికతకు నిదర్శనమన్నారు. భూమా అఖిలప్రియ, బ్రహ్మానందరెడ్డిల మీద వైకాపా నేత జగన్‌కు ఎందుకంత పగనో అర్థం కావడం లేదన్నారు. మీ ఓటుతో బ్రహ్మానందరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో మీరు అభివ ృద్ధి చేయకపోగా మేం చేస్తే తప్పేంటని అన్నారు. రూ.135 కోట్లతో పట్టణంలో రూ.75 కోట్లతో గ్రామాల్లో మంచినీటి పథకాలను చేపడతామన్నారు. భూమా అఖిలప్రియ వస్త్రధారణపై విమర్శలు చేస్తున్న రోజా, తాను జబర్దస్త్ కార్యక్రమంలో ఎలాంటి దుస్తులు ధరించి డ్యాన్స్ చేస్తుందో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నంది పైపుల డైరెక్టర్లు సుజల, రాణి పాల్గొన్నారు.

## న్యాయ సహాయంపై 'పీఎల్‌వీ'లకు శిక్షణ శిబిరం

బ్రహ్మపుర : పేదలు, అభాగ్యులు, మహిళలు, వితంతువులు, నిస్సహాయులకు ఉచితంగా లభిస్తున్న న్యాయ సహాయంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు 'పారా లీగల్ వాలంటీర్స్' (పీఎల్‌వీ)లకు శిక్షణ శిబిరం ప్రారంభమైంది. గంజాం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్‌ఎస్‌ఏ) ఆధ్వర్యంలో స్థానిక జిల్లా జడ్జి కోర్టు ఆవరణలోని ఏడీఆర్ భవనం సమావేశ మందిరంలో ఇది ప్రారంభమైంది. వచ్చే 11వ తేదీ వరకూ జరుగుతుంది. నాలుగు రోజులపాటు రెండు విడతల్లో జరిగే ఈ శిక్షణ శిబిరంలో ఎంపిక చేసిన 89 మంది పీఎల్‌వీలకు శిక్షణ ఇస్తామని డీఎల్‌ఎస్‌ఏ కార్య దర్శి గుండిచా సామంత సింఘార్ తెలిపారు. జిల్లా జడ్జి, డీఎల్‌ఎస్‌ఏ అధ్యక్షులు మళయరంజన్ దాస్ పర్యవేక్షణలో జరిగే ఈ శిబిరంలో న్యాయ నిపుణులు, న్యాయవాదులు, వివిధ సంఘాలు, ఇతర అధికారులు పీవీ శ్రీనివాస్, తనయా తరాయి, టి.కె.రెడ్డి, అలకా మిశ్ర, సతీష్ పాణిగ్రహి, దిలీప్‌కుమార్ త్రిపాఠి, సుభోద్‌కుమార్ షడంగి, పి.ఎన్.పాత్ర్ తదితరులు శిక్షణ ఇస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## రాజకీయాలకు దూరం కావడం బాధగా ఉంది

ఎన్నికైన వెంకయ్య నాయుడు తెలిపారు. హైదరాబాద్ సోమాజీ గూడలోని ఓ హోటల్‌లో విలేకరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి ముందు ఇదే తన చివరి పాత్రికేయ సమావేశమని చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నన్ను ప్రతిపాదించగానే ఉద్వేగానికి గురయ్యా. 20 ఏళ్లుగా ఎంపీగా పనిచేసిన వ్యక్తి ఉపరాష్ట్రపతి కావడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. ఇకపై పార్టీ కార్య కలాపాలకు దూరంగా ఉండాలంటే బాధగా ఉంది. ఇకపై రాజకీయాలు మాట్లాడను. ప్రజా జీవితంలో దేశానికి అవసరమైన విషయాలపైనే మాట్లాడతా. దేశాభివృద్ధే అజెండాగా ఉంటాం. నేను ఇప్పటి వరకు దేశంలోని 623 జిల్లాల్లో పర్యటించాను. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో కనీసం 20 సార్లైనా పర్యటించాను. రాజకీయ నేతలు ప్రజల్లో ఉంటేనే రాణిస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచి పరిణామాలను స్మరించుకోవాలి

మంచి పరిణామాలను స్మరించుకోవాలని, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఘటనల గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన ఆందోళనలను ఆంగ్లేయులు వూహించలేదు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సహా ఎందరో నాయకులు జైలు జీవితం గడిపారు. ఎన్నో బలిదానాలు జరిగాయి. సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హిందుఫౌజ్‌ను స్థాపించి పోరాటం చేశారు. గాంధీజీ సందేశాలను అందుకుని చిన్నా, పెద్దా అంతా ఏకమయ్యారు. స్వాతంత్ర్యం సాధిద్దాం లేదా చనిపోదాం అని గాంధీజీ పిలుపునిచ్చారు అని మోదీ గుర్తుచేశారు. 2022 నాటికి నవ భారత్ నిర్మించేందుకు అందరం కృషి చేయాలన్నారు.

అంతేగాక గాంధీజీ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కలిసికట్టుగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి చూపించాలన్నారు. మరోవైపు అహింస, అవినీతి వంటి అంశాలను కూడా మోదీ ప్రస్తావించారు. దేశాభివృద్ధికి అవినీతి అడ్డుకట్టగా మారిందని అభిప్రాయపడ్డారు. జీవన విధానంలో నియమ నిబంధనలు అతిక్రమిస్తే అది హింసను ప్రేరేపిస్తుందన్నారు. ఇటీవలి కాలంలో చిన్న చిన్న కారణాలే హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయన్నారు. కొందరు ఆందోళనల పేరుతో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసి నష్టాన్ని కలిగిస్తున్నారని, చట్టాన్ని ఉల్లంఘించి హింసకు పాల్పడుతున్నారని మోదీ అన్నారు.

## పర్యాటకానికి కొత్త ఉత్సాహం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలను నిర్వహించింది. ఎన్టీఆర్ మైదానంలో జరిగిన ఈ వేడుకలను గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అంతకు ముందు గిరిజన నృత్య ప్రదర్శనలను గవర్నర్, సీఎం తిలకించారు. గిరిజన యువతులతో కలిసి వారిద్దరూ ధింసా నృత్యం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. కూచిపూడి నృత్యం తరువాత ప్రభుత్వం ధింసా నృత్యానికి ఆ స్థాయిలో ప్రచారం కలిపిస్తోందని చెప్పారు. దేశ, విదేశాల్లో ధింసా నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పర్యాటకానికీ సరికొత్త ఉత్సాహం ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా అరకుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. అరకులో ఏడాదిలోగా రహదారులను విస్తరించి సుందరంగా తయారు చేస్తామన్నారు.అరకు ఎకో టూరిజం సర్క్యూట్ ను రూ.110కోట్లతో పూర్తి చేస్తామన్నారు. లంబసింగి, దల్లాపల్లిలో రిసార్టుల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అరకులో బెలూన్ ఫెస్టివల్, వాటర్ ఫాల్, ఎల్లో ఫ్లవర్ ఫెస్టివల్స్‌ను ఏటా నిర్వహిస్తామన్నారు.

ఆదాయపు పన్నుల పెంపునకు కృషి

గిరిజన ప్రాంతాల్లో ఆదాయ వనరుల్ని పెంచేందుకు కసరత్తు చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. కాఫీ, మిరియాల పంటల ద్వారా మంచి ఆదాయ వచ్చేందుకు అవకాశాలున్నాయన్నారు. ప్రకృతి సేద్యాన్ని బాగా విస్తరించేందుకు ఈ ప్రాంతంలో అవకాశాలున్నాయన్నారు. ఆర్గానిక్ ఆహార పదార్థాలకు ఎంతో ఆదరణ ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే ఆర్థికంగా గిరిజనులు బలపడేందుకు అవకాశం ఉందన్న సీఎం రూ.10వేల కనీస ఆదాయాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఎవరెస్టును ఎక్కడం గర్వకారణం

విద్యార్థులు చదువు, క్రీడలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన విద్యార్థులు ఎవరెస్టు ఎక్కడం ఎంతో గర్వకారణమన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అరకును మెడికల్ అండ్ హెల్త్ హబ్‌గా తయారు చేస్తామన్నారు. అనారోగ్యం బారిన పడిన వారు ఈ ప్రాంతంలో నాలుగు రోజులు ఉంటే కోలుకునే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ కృషి అభినందనీయంః గవర్నర్

అరకు బ్రాండ్ ఇమేజ్ పెంచే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని గవర్నర్ నరసింహన్ అభినందించారు. అరకులో నేచర్ క్యూర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అరుకుకు నవ్య అరుకు అని పేరుపెట్టాల్ని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నక్కా ఆనందబాబు, అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, జడ్పీ ఛైర్ పర్సన్ లాలం భవానీ స్థానిక ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రిలకు ఘనంగా వీడ్కోలు

అరకులో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొని విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు ఎంఎల్‌సి పప్పల చలపతిరావు, శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఉడా వైస్ చైర్మన్ బసంత కుమార్, జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ తదితరులు ఘనవీడ్కోలు పలికారు.

## సమ్మిళిత అభివృద్ధే ఆర్బీఐ లక్ష్యం

వల్ల కొందరైనా ఆర్థిక అక్షరాస్యత నేర్చుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ నూర్ బాషా మాట్లాడుతూ దేశంలోని అన్ని బ్యాంకులు ధనిక, పారిశ్రామిక వర్గాలకు రుణాలు ఇస్తున్నాయని, కిందస్థాయి ప్రజలకు మాత్రం రుణాలు అందడం లేదన్నారు. రుణాలు అందక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి ఉందని, అదే సమయంలో విజయ్‌మాల్యా లాంటి పారిశ్రామిక వేత్తలకు కోట్లరూపాయల రుణాలు ఇస్తున్న పరిస్థితి ఉందన్నారు. విధానాన్ని బ్యాంకులు పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రిజర్వు బ్యాంకు అధికారులు రమణమూర్తి, సావిత్రి, లీడ్ బ్యాంకు మేనేజర్ సుదర్శనరావు, ఏఎస్‌యూ ఆంధ్రాబ్యాంకు మేనేజర్ రమాదేవి, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైపాస్ నిర్మాణంపై భిప్రాయ సేకరణ

బళ్లారి : బళ్లారి నగరాభివృద్ధి ప్రాధికార (బుడా) ఆధ్వర్యంలో సిరుగుప్ప-అనంతపురం రహదారులను కలిపే బైపాస్ నిర్మాణంపై సంబంధిత రైతులతో జిల్లాఅధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా అధికారి డా.వి.రామప్రశాత్ మనోహర్, ఎమ్మెల్సీ కె.సి.కొండయ్య, బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు, బుడా కమిషనర్ జహీర్‌అబ్బాస్, అసిస్టెంట్ కమిషనర్ కుమారస్వామి పాల్గొని బైపాస్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న రైతుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందరేగా జిల్లా అధికారి మాట్లాడుతూ నగర అభివృద్ధిని ద ృష్టిలో ఉంచుకుని సిరుగుప్ప, అనంతపురం రహదారులను కలిపే 9.66 కిలోమీటర్ల బైపాస్ నిర్మాణం చేపడుతున్నాం.

టేకిట్-ఈజీ




రజనీ సార్ దాగుడుమూతలు ఆడుతున్నారు...
రాజకీయాల్లోకి వచ్చేది, లేనిది తెలీదు ! ఉన్నపార్టీని వీడి అక్కడికి వెళ్ళేది ఆలోచించు !!

## ఆకట్టుకున్న 'మద్రాస్ డే' వేడుకలు



చెన్నై : నగరంలోని ఎతిరాజ్ మహిళా కళాశాలలో మద్రాస్ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రముఖ వక్త నీనా జాన్ అధ్యక్షతన కళాశాలలోని చరిత్ర, పర్యాటక నిర్వహణ విభాగాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నగర చరిత్రను తెలిజేయడంతోపాటు, ఆ సంపదను కాపాడుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది కళాశాలలోని చరిత్ర, పర్యాటక నిర్వహణ విభాగాలు ప్రారంభమై 75 వసంతాలు పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వ హించామని కళాశాల నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఐ.నిర్మల, చరిత్ర, పర్యాటక మేనేజ్‌మెంట్ అధ్యక్షరాలు షీల కిరుభాకరం, ఎతిరాజ్ కళాశాల ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు వి.యం. మురళీధరర్షి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా కళాశాలలోని వివిధ విభాగాల మధ్య పలు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.

వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన ప్రదర్శనలోని వస్తువులను తిలకిస్తూ విద్యార్థులు సందడి చేశారు. పాత వస్తువులతో సెల్ఫీలు దిగారు. వేడుకలు ఆద్యంతం కనువిందు చేశాయి.

## నీట్‌పై గ్రామీణ విద్యార్థులకు అవగాహన కల్పిస్తాం : సెంగోట్టయన్



చెన్నై : నీట్ పరీక్షలను సమర్థంగా ఎదుర్కోవడానికి రాష్ట్రంలోని గ్రామీణ విద్యార్థులకు సీడీ రూపంలో గైడ్‌లు అందించనున్నట్లు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి సెంగోట్టయన్ పేర్కొన్నారు.

చెన్నై ఎగ్మూరులోని ప్రభుత్వ మ్యూజియం ప్రాంగణంలో 'చెన్నై 2000 ప్లస్ ట్రస్ట్', రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 'చెన్నై వట్టారత్తిన్ పణ్ణిడ్కెయ వరలారు మట్రుం తొల్లియల్' అనే అంశంపై నిరంతర ఉపన్యాసాల ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్ర పాఠశాల విద్య, పురావస్తు, క్రీడలు, యువజన సంక్షేమశాఖ మంత్రి కె.ఎ.సెంగోట్టయన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా పురావస్తు తవ్వకాల్లో పాల్గొని ఉత్తమ సేవలు అందించిన ఆ శాఖకు చెందిన ఐదుగురు ఉద్యోగులకు మంత్రి పురస్కారాలు అందజేశారు. తర్వాత పురావస్తు తవ్వకాల్లో లభించిన వస్తువులతో అక్కడ ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

# తరగని విజ్ఞానం పంచండి

## ఎస్సీ కార్పొరేషన్ ఎండీ విజయకుమార్




ఒంగోలు : విజ్ఞానం ఎవరి సొత్తు కాదు, పేద దళితులకు దానిని పంచండి.. ఆత్మగౌరవంతో బతికేలా వారి అభ్యున్నతికి క ృషి చేయండని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండీ జీఎస్ఆర్కేఆర్ విజయకుమార్ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన జిల్లాలోని ఫెసిలిటేటర్లకు ఉద్బోధించారు. స్థానిక బచ్చల బాలయ్య కల్యాణ మండపంలో జిల్లాలో ఎంపికైన 640 మంది ఫెసిలిటేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ్కుమార్ జ్యోతి వెలిగించి.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్రామ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజం మనకేం చేసిందనే నిస్సహాయతను వీడి, మన జాతికి ఏం చేస్తున్నామని ప్రశ్నించుకోవాలని, అంబేడ్కర్ను స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని అన్నారు. చిన్నప్పటి నుంచి అంటరానితనం, వివక్షకు గురైనా అంబేడ్కర్ నిరాశతో వెనుతిరగలేదని, బరోడా రాజు చేసిన రూ.25ల ఆర్థిక సాయంతో కొలంబియాలో చదువుకుని విజ్ఞానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా నిలిచారని స్ఫూర్తి నింపే యత్నం చేశారు. మీ బాధ్యతను తెలుసు కోండి, గ్రామాల్లో అణగారిపోతున్న వారిని జాగ ృతి చేయండి, సామాజిక అభివ ృద్ధిలో భాగస్వాములు కండి అని అన్నారు. వంద రోజుల్లో గ్రామాల్లోని నిరక్షరాస్యులైన ఎస్సీలను అక్షరాస్యులుగా చేయడానికి ఫెసిలిటేటర్లు కంకణబద్ధులు కావా లని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎ.జయరామ్, స్టెప్ సీఈవో బి.రవి, ఈవోలు బి.వి.రమణ, వె.బాబన్న, టి.ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

# 3కిలోల బంగారుతో దీపార్థులను చేయించిన పీఠాధిపతి

నంద్యాల : నూర్బాషాల సంక్షేమమే తెదేపా ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. నంద్యాల పట్టణంలోని పురపాలక పట్టణ భవనంలో నూర్బాషా సంఘం ఆధ్వర్యంలో తెదేపా నాయకులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేఈ మాట్లాడుతూ.. దుల్హన్ పథకం కింద ఇప్పటికే ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని, ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల సహాయాల్ని అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నంద్యాలలో నూర్బాషా కమ్యూనిటీ భవనం, షాదీఖానా ఏర్పాటుకు అవసరమయ్యే స్థలాన్ని కేటాయించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ.. నూర్బాషాల ఫెడరేషన్ ఏర్పాటుకు తన వంతుగా సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రభుత్వం పేద నూర్బాషాల విద్యా ర్థుల ఉన్నత చదువుతోపాటు విదేశీ విద్యకు సైతం ఆర్థిక సాయాన్ని అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాల నియోజక వర్గంలో నూర్బాషా దూదేకులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. వీరిని ఆర్థి కంగా, సామాజికంగా ఉన్నత స్థితికి తీసుకువచ్చేందుకు మంత్రి వర్గం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో అనంతపురం జడ్పీ ఛైర్మన్ చమన్సాబ్, ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కదిరి అక్బర్బాషా, ఆర్ఐసీ మాజీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# చదువుతోపాటు నైపుణ్యం అవసరం

ఆదోని : ఉన్న వూరికి.. కన్నవారికి మంచి చేస్తేనే మన జీవితానికి అర్థం ఉంటుందని మాజీ స్పీకరు నాదేండ్ల మనోహర్ అన్నారు. ఆదోనిలోని వాసవి కల్యాణ మండపంలో మహాయోగి లక్ష్మమ్మవ్వ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో రాచోటి రామయ్య అధ్యక్షతన 65 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేసి మాట్లాడారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ అక్షరాస్యత దిశగా అడుగులు వేస్తే మనతోపాటు మన కుటుం బాలు బాగుంటాయన్నారు. చదువుతోపాటు వ్యక్తిగత, సామాజిక నైపుణ్యాలు అలవర్చుకోవాలని సూచించారు. అమెరికాలోని పీపుల్టెక్ కంపెనీ సీఈవో టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ తాను సాధారణ విద్యార్థినని, ఆంగ్లం సైతం సరిగ్గా వచ్చేది కాదన్నారు. అలాంటిది పట్టుదల, కసితో చదివి అమెరికాలో సొంతంగా కంపెనీని ప్రారంభించి 1,200 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఆదోనిలో సైతం కంపెనీ ద్వారా 200 మందికి ఉపాధి మార్గాలు చూపాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు.

ఈ కార్యక్రమంలో రాచోటి సుబ్బయ్య, ఆర్.ఎం.జి.రెడ్డి, బ్యాంకు సీఈవో గట్టు మురళీకుమార్, పురప్రముఖులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# ఈనెల 11 నుంచి అంతర్ జిల్లాల క్యారమ్ పోటీలు

నెల్లూరు : అంతర్ జిల్లాల క్యారమ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగుతాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వెంకయ్య, వె.రమేష్, బి.వెంకటేశ్వర్లు, గజేంద్ర, సుబ్రహ్మణ్యం, సాయి ఈ పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ నెల 7వ తేదీన సంతపేటలోని తమ అసోసియేషన్ కార్యా లయంలో వీరిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

# నంద్యాలలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ను గెలిపించాలని కోరుతూ నంద్యాలలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను ప్రారంభించింది. ఈ రోజు నుంచి 15వతేదీ వరకు నిర్వహించనున్న ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాశ్రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తులసిరెడ్డి, అభ్యర్థి అబ్దుల్ ఖాదర్లు పాల్గొన్నారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిన రోజే పాదయాత్రను ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి దుష్ట త్రయ పార్టీలైన భాజపా, తెదేపా, వైకాపాలను తరిమివేయాలన్నారు. పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీమలో విద్యాభివృద్ధికి కృషి చేస్తాం

## రాయలసీమ రేంజి ఐజీ షేక్ మహ్మద్ ఇక్బాల్



ఆదోని : రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని ప్రభుత్వ, పురపాలక పాఠశాలల్లో విద్యాభివ ృద్ధికి తనవంతు క ృషి చేస్తానని, దీనికి ప్రజలు సైతం ముందుకు రావాలని రాయలసీమ రేంజి ఐజీ షేక్ మహ్మద్ ఇక్బాల్ పిలుపునిచ్చారు. ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు అధ్యక్షతనజరిగిన కార్యక్రమంలో ఎస్పీ గోపీనాథ్జెట్టితో కలిసి ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ తాను సైతం కోసిగి ప్రాంతానికి చెందినవాడినని, ఆదోని కళాశాలలో విద్యనభ్యసించానని చెప్పారు. సీమ పరిధిలోని అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లోని పురపాలక, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించానని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మరుగు దొడ్లు, నీటి వసతి లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పోలీసు, రెవెన్యూ, పురపాలక శాఖ అధికారులతో కలిసికట్టుగా వసతులు కల్పించేందుకు క ృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్య తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రధానంగా ప్రభుత్వ విద్యాలయాల్లో చదువు తున్న విద్యార్థినుల్లో రక్తహీనతతో బాధపడుతున్నట్లు జిల్లా అధికారులు చెబుతున్నారని దీనిని అధిగ మించాల్సిన అవసరం మనపై ఉందని వివరించారు. అనంతరం పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ తమ పాఠశాల మైదానంలో కొందరు ఈవ్టీజింగ్కు పాల్పడు తున్నారని, వారి నుంచి రక్షణ కల్పించాలని కోరారు. పాఠశాల మైదానం అధ్వానంగా ఉందని చెప్పారు. దీనికి స్పందించిన ఐజీ మాట్లాడుతూ ఈవ్టీజింగ్ను పోలీసు శాఖ తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులతో మాట్లాడి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయిస్తామని పేర్కొన్నారు. తరగతుల కొరత ఉన్న పాఠశాలల్లో గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, తాగునీటి ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు పురపాలకశాఖ కమిషనరుతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుం టామన్నారు. అవసరమైతే జిల్లా, రాష్ట్ర అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు.

ఎస్పీ గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ రాయి లాంటి విద్యార్థులను ఉపాధ్యాయులు సాన బెట్టి రత్నాల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆర్డీవో ఓబులేసు మాట్లాడుతూ పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు అన్నిశాఖల అధికారులతో కలిసి పనులు చేసేలా చూస్తామన్నారు.

అనంతరం పోలీసు శాఖ విద్యార్థులకు నిర్వ హించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందినవారికి ఐజీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కమి షనరు రామలింగేశ్వర్, ఎంఈవో శివరాములు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామయ్య, సీఐలు చంద్రశేఖర్, శివశంకర్, దైవప్రసాద్, గౌస్, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## టీకాతో చిన్నారికి అస్వస్థత

వెంపరాల : మండలంలోని వెంపరాల ఎస్సీ కాలనీకి చెందిన వెంకట్రావు ద్వితీయ కుమార్తె సుమాంజలి(4)కి ఎమ్మార్ టీకా వేసిన వెంటనే వాంతులై జ్వరం రావడంతో అస్వస్థతకు గురయ్యారు. కంగారు పడిన మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యసేవలందించినా ఫలితం లేకపోవడంతో హుటాహుటిన అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి తల్లి వెంకట రమణ వివరాలను మేరకు.. వెంపరాల గ్రామంలో పిల్లలతో కలిసి వెళ్లిన తమ బిడ్డకు ఎమ్మార్ టీకా వేశారన్నారు. తొలుత వాంతులై అనంతరం జ్వరం రావడంతో అపస్మారక స్థితిలో పడిపోయా రన్నారు. అద్దంకి వైద్యశాలలో వైద్యులు డాక్టర్ జయచంద్ర, డాక్టర్ సి.హెచ్.వి.నాగభూషణం పరిశీలించి మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు మాతా శిశు వైద్యశాలకు తరలించారు. ఈ విషయమై డాక్టర్ నాగభూషణం విలేకరులతో మాట్లాడుతూ చిన్నారికి పుట్టుకతోనే మూర్ఛ వ్యాధి ఉందని, దీనికి సంబంధించిన మందులు వాడుతున్నారన్నారు. పాపకు ఎలాంటి ప్రాణాపాయం లేదని, ముందస్తు చర్యల్లో భాగంగా ఒంగోలు మాతాశిశు కేంద్రానికి తరలించినట్లు వెల్లడించారు.

## అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు ప్రారంభం



కర్నూలు : జిల్లాలో క్రీడాప్రాదికారిక సంస్థ మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా క్రీడాలాభివ ృద్ధి అధికారి జగన్నాథరెడ్డి, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి హర్షవర్ధన్లు జెండా ఖపి ప్రారంభించారు. ఈ సందర్భంగాజగన్నాథరెడ్డి మాట్లాడుతూ ఈ నెల19 నుంచి 20వ తేదీ వరకు ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ రోజు జరుగుతున్న పోటీల్లో ఎంపికైన వారు పాల్గొంటారన్నారు.

## డిసెంబరులోగా లక్ష్యాన్ని పూర్తిచేయాలి

కర్నూలు : ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత లక్ష్యాలను డిసెంబరు మాసంలోగా పూర్తిచేయాలని ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవ చౌదరి జిల్లా అధికారులను అదేశించారు. ఆయన అమరావతి నుంచి జిల్లా అధికారులతో వీసీలో మాట్లాడారు. జిల్లాలో 20,500 హెక్టార్లకు బిందు సేద్యం అమలు చేయాలనే లక్ష్యం ఉండగా 6వేల హెక్టార్లకు ఇచ్చామని, మరో 12,500 హెక్టార్లకు పరికరాలు ఇచ్చేందుకు రైతుల వివరాలు నమోదు చేస్తు న్నట్లు ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు సమాధానం చెప్పారు. 2016-17లో అసంపూర్తిగా ఉన్న రెండువేల హెక్టార్లను ఆగస్టు చివరిలోగా పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు వెళ్లి బిందు సేద్యంపై అవగాహన కల్పించాలని సూచిం చారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యానశాఖ అధికారులు, ఎంఐఈలు, ఎంఐఓలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యం

నంద్యాల : కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపిస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు డా.ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. నంద్యాలలో కాంగ్రెస్ నాయకులు, నంద్యాల అభ్యర్థి జి.అబ్దుల్ ఖాదర్తో కలసి కాంగ్రెస్ పార్టీ ప్రచార పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రజాస్వామ్య ముసుగులో ఉన్న నియంత అని పేర్కొన్నారు. మౌలిక సూత్రాలకు విఘాతం కల్గించేలా భాజపా, వాటి మిత్ర పార్టీలైన తెదేపా, వైకాపాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మోదీ నియంతృత్వం వల్ల పెద్ద నోట్ల రద్దుతో ఆర్థిక అత్యవసర పరిస్థితి ఏర్పడి ఇప్పటికీ ఫలితాలను అనుభవిస్తు న్నామన్నారు. నంద్యాల ఉప ఎన్నిక దేశంలోనే ఖరీదైన ఎన్నికగా చరిత్రకు ఎక్కబోతుందన్నారు. ఇద్దరు ధనవంతులైన నాయకుల మధ్య నంద్యాల భవిష్యత్తు నలిగిపోతోందన్నారు. రెండు పార్టీలవి దిగజారుడు రాజకీయాలని అబ్దుల్ ఖాదర్ విమర్శించారు. రోడ్ల విస్తరణ పేరుతో పట్టణాన్ని ఆర్థికంగా కుంగదీశారని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శీలం ఓబులేసు, మగ్బుల్ హుస్సేన్, వి.వాసు, చింతలయ్య, ధ్రువకుమార్రెడ్డి, ఎన్.రవికాంత్, మస్తాన్ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో పద్మావతినగర్లో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల వ్యూహంపై రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అలీఖాన్తో చర్చించారు. వారి వెంట ప్రచారంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కడప ఉపాధ్యక్షుడు దామోదర్, కర్నూలు నాయకులు కాశీం, ఆసీఫ్, యాకుబ్లు పాల్గొన్నారు.

## చెన్నుపల్లిలో కొండ చిలువ కలకలం

చెన్నుపల్లి : మండలంలో చెన్నుపల్లి గ్రామంలోని ప్రధాన రహదారి అంచున ఓ కొండచిలువ కలకలం రేపింది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా, అటు వైపుగా కొండ చిలువ రావడం గమనించి కేకలు వేస్తూ పరుగు తీశారు. గ్రామంలోని కొందరు యువకులు సమీపంలోకి వచ్చి ముళ్లపొదల్లో ఉన్నట్లు గమనించి బయటికి వచ్చిన తర్వాత కొట్టి చంపేశారు.

గత కొద్ది రోజులుగా గ్రామంలో సంచరిస్తూ భయాందోళన కలిగిస్తోందని యువకులు తెలిపారు.

# వైకాపా నవరత్నాలు ఏమీ చేయలేవు

- 2019 ఎన్నికల్లో ఆ పార్టీ బంగాళాఖాతంలో కలసిపోవడం ఖాయం
- జగన్, రోజాలపై మండిపడ్డ నుడా ఛైర్మన్ కోటంరెడ్డి



నెల్లూరు : వైకాపా నవరత్నాలు తెలుగుదేశం పార్టీని ఏమీ చేయలేవని, 2019 ఎన్నికల్లో ఆపార్టీ బంగాళా ఖాతంలో కలసిపోవడం ఖాయమని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జోస్యం చెప్పారు. రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్లుగా అహర్ని శలు కష్టపడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్రెడ్డి, రోజా పదేపదే విమర్శలు చేయడం హేయమైన చర్యని, వారికి ప్రజలు సరైన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నగరంలోని ఎన్టీఆర్ భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ప్రతిపక్షనేతలు జగన్, రోజాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎవరు, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా గెలుస్తుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలోనే మహిళల అభివ ృద్ధి, సంక్షేమానికి బాటలు వేసినట్లు తెలిపారు.

వైఎస్ హయాంలో జగన్ దోపిడీ కారణంగా మహిళా ఐఏఎస్లు, ఐపీఎస్లు జైలుకెళ్లారన్నారు. రోజా దిగజారుడు రాజ కీయాలకు పాల్పడుతున్నారని, మంత్రి అఖిలప్రియ డ్రస్కోడ్పైనా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిపై కాకాణి గోవర్ధన్రెడ్డి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కేసును చూసుకోవాలని, అనవసరంగా తమ ముఖ్యమంత్రిపై, నాయకులపై అవాక్కులు, చెవాక్కులు పేలితే కార్యకర్తలు చూస్తూ వూరుకోరని కోటంరెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, సీనియర్ నాయకులు ఆర్కేటీ శేషయ్య, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, మైనార్టీసెల్ అధ్యక్షుడు మొయినుద్దీన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జలదంకి సుధాకర్, నాయకులు కువ్వారపు బాలాజీ, వెంగయ్య, సుధీర్నాయుడు, సిద్ధిక్, మల్లి, రవి, కేసీ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరుకు ప్రత్యేక స్థానమే లక్ష్యం: జేసీ

బిట్రగుంట : తప్పుల రహిత రెవెన్యూ రికార్డులు తయారుచేసి రాష్ట్రంలోనే జిల్లాకు ప్రత్యేక స్థానం తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ పేర్కొన్నారు. కప్పరాళ్లతిప్పలోని తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యను ఎలా పరిష్కరిస్తారో చెప్పాలని ఒక్కో వీఆర్వోని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ రికార్డుల పరంగా చిన్న చిన్న తప్పిదాలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు చూసి కలెక్టర్ ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. తప్పిదాలు గుర్తించి చక్కదిద్దేందుకు మార్గదర్శకాల మాలిక తయారు చేయించా రన్నారు. ఎవరి స్థాయిలో ఎలాంటి సమస్యలు చక్కదిద్దాలో నిర్ణయాధికారాలు కూడా ఇచ్చామన్నారు. ఇప్పటికి జిల్లాలో రెవెన్యూ రికార్డులను పరిశీలించి 10 లక్షలకు పైగా తప్పిదాలను గుర్తించామన్నారు. బోగోలు మండలంలోనే 2268 తప్పులు గుర్తించామన్నారు. డిసెంబర్ నాటికి తప్పులు రహిత రెవెన్యూ రికార్డులు తయారు చేయాలన్నారు. బోగోలు మండలంలోని ఉమామహేశ్వరపురం ఫెయిర్ల్యాండ్ రిజిస్టర్తో సహా గ్రామలెక్కలన్నీ గల్లంతయ్యాయని ఆ రైతులకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించగా ఎఫ్ఎంబీ ఆధారంగా సర్వే చేసి రికార్డు తయారు చేసి సమస్యలను తొలగిస్తామన్నారు. మండలంలోని చింతలగిరి వారికండ్రిక, అక్కరాజువారికండ్రిక, ఏబీకండ్రిక, భాస్కరవారి కండ్రిక, సుందరగిరివారికండ్రిక, ఉమా మహేశ్వర పురం గ్రామాల రైతులు రైతు వారీ పట్టాలు ఇప్పటికీ తెచ్చుకోలేక నరకయాతన పడుతున్న తీరును ప్రస్తావించగా జిల్లా కలెక్టర్ రూపొందించిన మార్గదర్శినిలో ఈ అంశాలు కూడా ఉన్నా యన్నారు. జిల్లాలో చేపడుతున్న తప్పుల రహిత రెవెన్యూ రికార్డుల ప్రక్రియ తీరుపై రాష్ట్రప్రభుత్వ ప్రధాన అధికారుల వద్ద త్వరలో ప్రజంటేషన్ చేయనున్నామని చెప్పారు.

సమావేశంలో ఆర్డీవో భక్తవత్సలరెడ్డి, ఇన్ఛార్జి తహశీల్దార్ జూలియాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సమగ్ర భూసర్వే జరిగేనా!?

స్వాతంత్య్రానంతరం డెబ్బై ఏండ్ల కాలంలో శాస్త్రీయంగా, సమగ్ర భూ సర్వే జరుగకపోవటం పెద్ద లోపం. నిజాం కాలంలో 1936లో భూ బందోబస్తు పేర సర్వే జరిగింది. ఆ తర్వాతి కాలంలో ప్రభుత్వాలెన్ని మారినా భూ సర్వే గురించి ఎవరూ పట్టించుకోలేదు. చిన్న, సన్న కారు రైతుల పేరుతో అనేక ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన పాలకులు అవి ఎవరికి చేరుతున్నాయో, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్నదిపట్టించుకోలేదు. స్వరాష్ట్రంలో ఒక్కరోజే సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు సమగ్ర భూ సర్వే నిర్వహించటం ముదావహం. రాష్ట్ర ప్రభుత్వం మరో చరిత్రాత్మకమైన నిర?యం తీసుకున్నది. రాష్ట్రంలో గ్రామం యూనిట్‌గా సమగ్ర భూసర్వేను శాస్త్రీయంగా నిర్వహించి భూదస్త్రాల్లో నెలకొన్న గందరగోళానికి తెరదించటానికి సమాయత్తమవుతున్నది. రాష్ట్రంలోని రెండు కోట్ల డ్బై ేలక్షల ఎకరాల భూమి ని సర్వే ఆఫ్ ఇండియాతోపాటు దేశంలోని ప్రతిష‘త్మక ఇతర ఏజెన్సీల సాయంతో సమగ్ర భూసర్వే, సెటిల్‌మెంట్ చేయ తలపెట్టింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో భూమి కేంద్రంగా సాగుతు న్న వివాదాలకు, నేరాలకు అడ్డుకట్టవేసే దిశగా అడుగులు వేస్తున్నది. దీనికిగాను రాష్ట్రంలోని 3,500 మంది రెవెన్యూ అధికారులు 10,850 గ్రామాల్లో సర్వే నిర్వహించి భూకమతా లు, సాగుదారులు, సొంతదారులు, పట్టాదారుల వివరాలను వాస్తవ రూపంలో పొందుపరు స్తూ, ప్రతి పట్టా భూమికి ఒక నంబర్ కేటాయించి భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేయనున్నారు. ఈ సమగ్ర సర్వే తర్వాత భూ రికార్డులన్నింటినీ సమస్త వివరాలతో కంప్యూటర్‌లో చేరుస్తారు. ఈ వివరాలను అనుసంధానించడం (ఆన్‌లైన్) ద్వారా భూ యాజమాన్యంలో ఏ చిన్న మార్పు జరిగినా క్షణాల్లో సీసీఎల్‌ఏలో కూడా నమోదవుతుంది. దీన్ని భూ సర్వేలో విప్లవాత్మక చర్యగా చెప్పుకోవచ్చు. అలాగే పట్టాదారు పాస్ పుస్తకాలను, పహాణీ పత్రాలను కూడా సరళతరం చేసి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంచటం హర్షించదగిన విషయం. అత్యంత క్లిష్టమైన, ఎవరికీ అర్థం కాని విషయమేదైనా ఉన్నదంటే అది భూ యాజమాన్య వివరాలే అన్నది అందరికీ అనుభవమే. ఏ ఊరికి వెళ్ళి చూసినా, సాధారణంగా రైతు ఆధీనంలో ఉన్న భూమికి, పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న దానికి పొంతన ఉండదు. విస్తీర?ంలో లెక్క అసలే సరిపోదు. ఇట్లా ఏ గ్రామం తీసుకున్నా భూ యాజమాన్యం, పట్టా, సాగు వివరాలన్నీ పెద్ద అంతుచిక్కని సంక్లిష్ట సమస్యగా ఉంటున్నది. ఈ క్రమంలోంచి భూ విక్రయాలు జరిగినప్పుడో, పంపకాలు చేసుకుంటున్నప్పుడో తలెత్తే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలోంచే భూమి కేంద్రంగా అనేక కోర్టు వివాదాలు, కొట్లాటలు ఏర్పడి హత్యానేరాల దాకా పోయినవి కోకొల్లలు. గ్రామీణ సమాజంలో నేరాలన్నీ భూ వివాదాల్లోంచే జరుగుతున్నవిగా తేటతెల్లమవుతున్నది. ఇలాంటి అయోమయం ఏన్నో ఏండ్ల నుంచి తెలంగాణ గ్రామీణ సమాజా న్ని పట్టి పీడిస్తున్నా పాలకులు పట్టించుకున్న పాపానపోలేదు. పైగా సీమాంధ్ర పాలనలో తీసుకున్న నిర్ణయాలన్నీ గ్రామీణ సమాజాన్నీ, భూ యాజమా న్య వివరాలను మరింత సంక్లిష్టం చేశాయి. గ్రామాల్లో పట్వారీ వ్యవస్థను రద్దుచేసి దాన్నొక విప్లవాత్మక నిర?యంగా ప్రచారం చేసుకున్న పాలకులు, నిజానికి భూ సంబంధిత విషయాల్లో మరింత అయోమయం సృష్టించారు. అప్పటివరకు భద్రంగా ఉన్న పట్టణ ప్రాంత విలువైన భూములను బంధు మిత్రులకు సంతర్పణ చేయడానికే హటాత్తుగా పట్వారీ వ్యవస్థను రద్దు చేశారనే ఆరోపణలను కొట్టిపారేయలేం. టీడీపీ పాలనా కాలం నుంచి తెలంగాణ భూములన్నీ వలసవాదుల వశమవడం ప్రారంభమైంది. దీంతో పాటు భూముల ఆధీనంపై మరింత అస్పష్టత ఏర్పడ్డది. ఈ నేపథ్యంలో తెలంగాణ అవతరణ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజోపయోగ విప్లవాత్మక నిర?యాల్లో సమగ్ర భూసర్వే అత్యంత కీలకమైనది. స్వాతంత్య్రానంతరం డెబ్బై ఏండ్ల కాలంలో శాస్త్రీయంగా, సమగ్ర భూ సర్వే జరుగకపోవటం పెద్ద లోపం. నిజాం కాలంలో 1936లో భూ బందోబస్తు పేర సర్వే జరిగింది. ఆ తర్వాతి కాలం లో ప్రభుత్వాలెన్ని మారినా భూ సర్వే గురించి ఎవరూ పట్టించుకోలేదు. చిన్న, సన్న కారు రైతుల పేరుతో అనేక ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన పాలకులు అవి ఎవరికి చేరుతున్నాయో, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్నది పట్టించుకోలేదు. స్వరాష్ట్రంలో ఒక్కరోజే సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు సమగ్ర భూ సర్వే నిర్వహించటం ముదావహం.

## డోక్లామ్ సీరియస్ ఇష్యూనే కాదు: దలైలామా



న్యూఢిల్లీ: సిక్కింలోని డోక్లామ్ నుంచి భారత్ వెనక్కి తగ్గకపోతే 1962 నాటి పరిస్థితి ఎదురుకాక తప్పదని చైనా.. మేం కూడా అప్పటివాళ్లం కాదని ఇండియా పర్సరం హెచ్చరికలు చేసుకున్నాయి. దీంతో రెండు నెలలుగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే ఇదసలు సీరియస్ ఇష్యూనే కాదని, భారత్-చైనాలు ఎప్పటికీ సోదర దేశాలేనని అంటున్నారు టిబెటన్ ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ బౌద్ధ గురువు దలైలామా! ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన దలైలామా.. డోక్లామ్ సమస్య అంత తీవ్రమైనది కాదన్న అభిప్రాయం వెలిబుచ్చారు. చైనా, భారత్‌లు రెండూ పెద్ద దేశాలే. ఇంతకు ముందు అనేక సందర్భాల్లో వీటి మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ హిందీ-చైనీ భాయి భాయి అంటూ వాటిని పరిష్కరించుకున్నాయి అని లామా అన్నారు. అయితే, ప్రస్తుత సందర్భంలో భారత్ అనుసరిస్తున్న తీరును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత్‌లో భావ వ్యక్తీకరణకు ఎలాంటి ఆంక్షలు లేవని, అందుకే స్వేచ్ఛగా నాఅభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానని దలైలామా పేర్కొన్నారు. త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 2012 లో ఇండియా-చైనా ఒప్పందంను ఉల్లంఘించి మరీ డ్రాగన్ కంట్రీ డోక్లామ్ వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టడంతో మొదలైన రచ్చ.. ఇప్పుడు ఇరుదేశాల ఆర్మీ సై అంటే సై అని కాలు దువ్వుకునేవరకు వచ్చిన సంగతి తెలిసిందే.

## ఆర్మీకి అర్జెంటుగా 20వేల కోట్లు ఇవ్వండి



న్యూఢిల్లీ: ఆర్మీ ఆధునీకరణ, రోజువారీ నిర్వహణ ఖర్చుల కోసం అత్యవసరంగా రూ. 20వేలకోట్లను అదనంగా కేటాయించాలని రక్షణమంత్రిత్వశాఖ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సిక్కిం-భూటాన్, టిబెట్ ట్రైజంక్షన్‌లోని డోక్లామ్ కొండప్రాంతంలో భారత-చైనా సైనికుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతున్న నేపథ్యంలో రక్షణ శాఖ నుంచి ఈ ప్రతిపాదన అందడం గమనార్హం. 2017-18 బడ్జెట్‌లో రక్షణశాఖకు అధిక ప్రాధాన్యమిచ్చి.. రూ. 2.74 లక్షల కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నిధులకు తోడు అదనంగా రూ. 20వేల కోట్ల అర్జెంటుగా కేటాయించాలంటూ రక్షణశాఖ.. కేంద్ర ఆర్థికశాఖను కోరింది. ఈ మేరకు రక్షణశాఖ కార్యదర్శి సంజయ్ మిత్రా నేతృత్వంలోని అధికారుల బృందం ఆర్థికశాఖ అధికారులతో భేటీ అయింది. రక్షణశాఖ విన్నపాన్ని సాధ్యమైనంత త్వరగా పరిశీలిస్తామని ఆర్థికశాఖ తెలిపింది. రోజువారీ నిర్వహణ, జీతభత్యాల కోసం బడ్జెట్‌లో రూ. 1,72,774 కోట్లు కేటాయించగా, కొత్త ఆయుధాలు, ఆర్మీ ఆధునీకరణ కోసం రూ. 86,488 కోట్లను కేటాయించింది. అయితే, ఆయుధాల దిగుమతిపై సరికొత్త కస్టమ్స్ సుంకం విధించడంతో రక్షణశాఖ బడ్జెట్‌కు భారీ కన్నం పడింది.

## ఆ చేపల్ని తింటే ఇక అంతే సంగతులు



విశాఖపట్నం: విశాఖ తీరంలో విషపు చేపల ఉనికి వెల్లడయింది. వీటిని తింటే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దేశంలోని తూర్పు తీరంలోకెల్లా ఒక్క విశాఖలోనే అత్యంత అరుదైన షార్ప్‌టెయిల్ మోలా రకం చేప ఉన్నట్టు పరిశోధకుల పరిశీలనలో తేలింది. దీనిని సన్‌ఫిష్‌గాను, పఫర్ ఫిష్‌గా కూడా వ్యవహరిస్తారు. స్థానిక మత్స్యకారులు కప్ప చేపగా పిలుస్తారు. అర్ధచంద్రాకారంలో సుమారు 4045 కిలోల బరువు, 1.4 మీటర్ల పొడవు ఉండే ఈ చేపలు తినేందుకు పనికిరావు. వీటిలో విషపూరితమైన సఫర్ పాయిజన్ గ్రంధులు ఎక్కువగా ఉంటాయి. ఇవి టెట్రాడోటాక్సిన్ అనే విషాన్ని విడుదలచేస్తాయి. వీటిని తింటే వాంతులవడంతోపాటు, పక్షవాతానికి గురై మరణిస్తారు కూడా.

ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ (ఎంఎల్‌ఆర్) విభాగం పూర్వ అధిపతి ప్రొఫెసర్ దేవర వేణు, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫిషింగ్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ)లో సీనియర్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ ఎన్ఎం కృష్ణ, ఆదికవి నన్నయ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.గోవిందరావు సముద్రంలో అరుదైన కొత్త జాతులు, అంతరించిపోతున్న మత్స్యసంపదపై పరిశోధనలు చేశారు. పరిశోధనల్లో ఇటీవల విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసరాల్లో ఈ కప్ప చేప (షార్ప్‌టెయిల్ మోలా) లభ్యమైంది. దీని ముక్కు చిలక ముక్కును పోలి ఉంటుంది. నోరు డైమండ్ ఆకారంలో ఉంటుంది. రెండు పళ్లు ఉంటాయి. ప్రపంచం మొత్తమ్మీద ఇలాంటి జాతి చేపలు 4 రకాలే ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

ఈ షార్ప్‌టెయిల్ చేపకు దగ్గర పోలికలున్న మరో రకం చేప పశ్చిమ తీరంలో ఉన్నట్టు ఇదివరకు గుర్తించారు. కానీ దానికి తోక మాత్రం ఉండదు. దీనిని శాస్త్రీయ పరిభాషలో మోలామోలాగా పిలుస్తారు. కాగా కప్ప చేపలు విషపూరితమని స్థానిక మత్స్యకారులకు తెలుసు. వీటిని తినడం ప్రాణాంతకమన్న విషయంపై అవగాహన కల్పించాల్సి ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

## నా తర్వాత టార్గెట్ అదే: అహ్మద్ పటేల్

అహ్మదాబాద్: రాజ్యసభకు ఐదోసారి ఎన్నిక కావడంపై కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. తనను గెలిపించిన ఎమ్మెల్యేలకు ఆయన ట్విట్టర్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేశారు. తనను ఓడించేందుకు విపరీతమైన డబ్బు ఖర్చు పెట్టడంతో పాటు అధికార బలాన్ని ఉపయోగించారని ఆయన ఆరోపించారు. తన తర్వాతి టార్గెట్ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలంటూ భవిష్యత్తు ప్రణాళికలను వెల్లడించారు. ఇది తన విజయం కాదని.. రాష్ట్రంలో అధికారం, డబ్బు విచ్చలవిడి పంపకం ఓటమి పాలయ్యాయని అహ్మద్ పటేల్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మూడు రాజ్యసభ స్థానాల కోసం నిర్వహించిన ఎన్నికల్లో ముగ్గురు బీజేపీ అభ్యర్థులు, ఓ కాంగ్రెస్ అభ్యర్థి బరిలో నిలిచారు. బీజేపీ నుంచి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీలు నెగ్గగా, బల్వంత్‌సిన్హ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. అయితే తీవ్ర ఉత్కంఠ పరిస్థితుల్లోనూ అహ్మద్ పటేల్ మ్యాజిక్ ఫిగర్ (44) ఓట్లతో విజయం సాధించారు.

# కవి సమయం

## దేవ దేవుని అవతరాలు- ప్రాముఖ్యత

మొదటి అవతారం : శ్రీ మన్నారాయణుని దివ్యరూపం
దానిని కేవలం పరమ యోగీంద్రులు మాత్రమే దర్శిస్తారు. ఆయన నాభి కమలం నుండి బ్రహ్మ జన్మించాడు. అతని అవయవాల్లో (బ్రహ్మ) లోకాలు కల్పింపబడ్డాయి.
రెండవ అవతారం : వరహావతారం : జగత్ సృష్టి కోసం పాతళంలోని భూమి నెత్తుతూ యచ్ఛేశుడై వరహారూపం ధరించాడు.
3వ అవతారం : నారదుడనే దేవర్షియై కర్మనిర్మోచకమయిన వైష్ణవతంత్రం చెప్పాడు.
4వ అవతారం : యీ అవతారం ధర్ముని పత్ని అయిన 'మూర్తి'కి నర నారాయణ మహర్షులుగా అవతరించారు.
5వ అవతారం : సిద్ధేశ్వరుడయిన కపిలుడు, అసురి అనే బ్రాహ్మణునకు, తత్వ సమూహాన్ని గురించి నిర్ణయం కల సాంఖ్యం ఉపదేశించాడు.
6వ అవతారం : అనసూయ యందు అత్రికి కుమారుడై అలర్కునికి, ప్రహ్లాదుడు మొ॥గు వారికి ఆత్మవిద్య బోధించాడు.
7వఅవతారంలో ఆకూతి యందు కుబికి జన్మించి యజ్ఞుడనే పేరుతో ప్రసిద్ధుడై దేవతలతో కలసి స్వాయంభువ మన్వంతరం రక్షించాడు.
8వ అవతారంలో మేరుదేవిని నాభికి జన్మించి ఉరుక్రిముడనే పేరుతో ప్రసిద్ధుడై విద్వాంసులకు పరమ హంస మార్గం ప్రకటించాడు.
9వ అవతారంలో మహర్షుల ప్రార్ధనలతో పృధుచక్రవర్తియై భూమిని ధీనువుగా చేసే సమస్త వస్తువులు సిరికాడు.
10వ అవతారంలో సముద్రాన్ని మధించేటప్పుడు తాబేలు రూపం ధరించి, మంద ర పర్వతాన్ని నేర్పుగా తన వీపు మీద నిలిపారు.

(సశేషం)

...కవితా రచన
శ్రీస్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

# పంచాంగం

మాసం : శ్రావణ ; బ.తదియ రా. 11-29
పూ.బా.పూర్తి వ.మ.12-18ల 01-55

గురువారం
10-08-2017

**మేషం:** ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. స్త్రీలకు శారీరక రుగ్మతలు, పనివారలతో చికాకులు అధికం. ఉద్యోగస్తులకు అధికారుల తీరు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. వాహనం పిల్లలకు ఇవ్వటం క్షేమం కాదు. మీ ప్రసంగాలు శ్రోతలను ఆకట్టుకుంటాయి. ఊహించని పెద్ద ఖర్చు తగిలే ఆస్కారం ఉంది.

**వృషభం:** ఆర్థిక వ్యవహారాల్లో ఎవరినీ అతిగా విశ్వసించవద్దు. సంగీత, సాహిత్య కళాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది. ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించటం వల్ల అస్వస్థతకు లోనవుతారు. స్త్రీలకు టీవీ, కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

**మిథునం:** బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. వివాదాస్పద విషయాల్లో మీ ప్రమేయం లేకుండా జాగ్రత్త వహించండి. ధనం కంటే ఆత్మగౌరవానికే ప్రాధాన్యం ఇస్తారు. ప్రయాణాల్లో కొంత అసౌకర్యం కలిగినా నెమ్మదిగా సమసిపోతాయి. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులను ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. జాగ్రత్త వహించండి. మీ సంతానం విపరీత ధోరణి ఆందోళన కలిగిస్తుంది. మీ కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగస్తులు ఇతర వ్యాపకాలు విడనాడి స్థిరచిత్తంతో పని చేయవలసి ఉంటుంది. గత సంఘటనలు అనుక్షణం జ్ఞప్తికి వస్తాయి.

**సింహం:** బ్యాంకు వ్యవహారాలలో ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వృత్తి వ్యాపారులకు అన్ని విధాలా కలసిరాగలదు. కుటుంబీకుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించవలసి ఉంటుంది. బంధువుల నుండి సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థులకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. క్రీడాకారులకు ప్రోత్సాహకరం.

**కన్య:** ఆర్థిక, మానసిక సమస్యలకు చక్కని పరిష్కార మార్గం గోచరిస్తుంది. కలిసి వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటారు. ఉద్యోగ యత్నంలో నిరుద్యోగులకు బిడియం, అభిమానం కూడదు. వృత్తి వ్యాపారులకు అన్న విధాలుగా కలసిరాగలదు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు మంచి స్పందన లభిస్తుంది.

**తుల:** వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు మంచి ఫలితాలనిస్తాయి. సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మంచి మాటలతో ఎదుటివారిని ప్రసన్నం చేసుకోవటానికి యత్నించండి. కలిసివచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటారు. ఆపత్సమయంలో ఆప్తులు అండగా ఉంటారు.

**వృశ్చికం:** బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. ఎంతటి విపత్కర పరిస్థితులైనా నిబ్బరంగా ఎదుర్కుంటారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు మంచి స్పందన లభిస్తుంది. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కుంటారు. ఒక స్థిరాస్తి విక్రయంలో పునరాలోచన మంచిది.

**ధనుస్సు:** ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. వృత్తి వ్యాపారాల్లో ఆటుపోట్లు, పోటీని దీటుగా ఎదుర్కుంటారు. పలుకుబడి, మంచితనం కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది.

**మకరం:** బ్యాంకు లోన్లు, పర్మిట్లు మంజూరవుతాయి. బంధువులు మీ నుంచి పెద్ద మొత్తంలో ధన సహాయం అర్థిస్తారు. మీ ఉన్నతిని చూసి అసూయపడేవారు అధికమవుతున్నారని గమనించండి. మీ వ్యాపకాలు తగ్గించుకుని కుటుంబ విషయాలపై శ్రద్ధ వహించండి. దూర ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆలయాలను సందర్శిస్తారు.

**కుంభం:** ఎరువులు, మందులు, సుగంధ ద్రవ్య, ఆల్కహాలు వ్యాపారులకు అభివృద్ధి కానవస్తుంది. బ్యాంకు వ్యవహారాలలో చికాకులు తప్పవు. ముఖ్యమైన వ్యవహారాలు గోప్యంగా ఉంచండి. రాజకీయాల్లో వారికి ప్రత్యర్థుల ద్వారా సమస్యలు ఎదుర్కొనకతప్పదు. ఉద్యోగస్తులకు పని ఒత్తిడి, శ్రమాధిక్యత వంటివి తలెత్తుతాయి.

**మీనం:** వాతావరణంలో మార్పుల వలన వ్యవసాయదారులకు నూతన ఉత్సాహం కానరాగలదు. స్త్రీల వాక్ చాతుర్యానికి మంచి గుర్తింపు లభిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు పురోభివృద్ధి. నిరుద్యోగులకు లభించిన అవకాశాలు తాత్కాలికమే అయినా సద్వినియోగం చేసుకోవటం మంచిది.

# సంకీర్తన

## లక్ష్మీ పార్వతులు అభయమిచ్చే శ్రావణమాసం



**కార్తీక**మాసంలో ప్రత్యేకతను సంతరించుకుని కనిపిస్తే, శ్రావణమాసంలో మంగళ .. శుక్రవారాలు విశిష్టతను సంతరించుకుని కనిపిస్తాయి. కార్తీకమాసం శివకేశవులకి ఎంత ఇష్టమైనదో, శ్రావణ మాసం లక్ష్మీపార్వతులకి అంత ప్రీతికరమైనది. ఈ మాసంలో గౌరీదేవిని పూజిస్తుంటారు. మంగళ గౌరి ఆరాధనలో భాగంగా నోములు, వ్రతాలు చేస్తుంటారు. సంతాన సౌభాగ్యాలను ఆ తల్లి రక్షిస్తూ ఉంటుందని విశ్వసిస్తుంటారు. శ్రావణ మాసంలో సోమవారం ... మంగళవారం ... శుక్రవారం ... పౌర్ణమి విశిష్టమై నవిగా చెబుతుంటారు. శ్రావణ సోమవారం రోజున చేసిన శివారాధన అద్భుతమైన ఫలితాలను ఇస్తుం దని మహర్షులు చెప్పడం జరిగింది. ఈ రోజున సాక్షాత్తు విష్ణుమూర్తి కూడా శివరాధాన చేస్తాడట. అందువలన ఈ రోజున పరమశివుడిని భక్తితో అభిషేకించిన వారిని ఆయనతో పాటు విష్ణువు కూడా అనుగ్రహిస్తాడని అంటారు. ఇక అమ్మవారిని మంగళ గౌరీ అంటారు కనుక మంగళవారం రోజున అమ్మవారిని పూజిస్తూ 'శ్రావణ మంగళ వారం' నోము నోచుకుంటూ వుంటారు. తమ సౌభాగ్యాన్ని కాపాడమంటూ వివాహిత స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ నోము నోచుకుంటారు.

**కనకధారా స్తోత్రం:**

సాధారణంగా శుక్రవారాన్ని ఎంతగానో ఇష్టపడే లక్ష్మీదేవి, శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం రోజుని మరింత ఇష్టపడుతుంది. వేంకటేశ్వర స్వామిది 'శ్రవణా నక్షత్రం' ... అందువలన ఈ మాసం అంటే అమ్మవారు ప్రత్యేకమైన అభిమానాన్ని చూపేతుంది. ఈ శ్రావణ మాసపు శుక్రవారం రోజున మహాలక్ష్మిని ఆరాధించడం వలన సకల సంపదలు లభిస్తాయని చెబుతారు. అదే విధంగా గోలక్ష్మి (ఆవు)ని పూజించిన వారికి సమస్త దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని అంటారు. ఈ రోజున అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి... 'కనకధారా స్తోత్రం' చదువుకున్నట్టయితే, సిరిసంపదలు కలుగుతాయి. ఇక పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున అందరూ 'వరలక్ష్మీ వ్రతం' జరుపుకుంటారు. ఈ రోజున ప్రతి ఊరు ... ప్రతి వీధి ... ప్రతి ఇల్లు వ్రతాలతో ... పేరంటాళ్ళతో కళకళలాడుతూ కనిపిస్తుంటాయి. ఈ వ్రతం జరుగుతోన్న ప్రదేశాలకు లక్ష్మీదేవి నేరుగా వస్తుందని అంటారు. ఇక శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో విశిష్టత వుంది. ఈ 'శ్రావణ పౌర్ణమి' రోజున 'రక్షాబంధన్' పండుగ జరుపుకుంటారు. జ్ఞాన స్వరూపంగా 'హయగ్రీవ స్వామి' ... పరిపూర్ణ అవతారంగా 'శ్రీ కృష్ణుడు' జన్మించింది ఈ మాసంలోనే. దైవ సంబంధమైన ఇన్ని వేడుకలకు వేదికగా నిలిచిన కారణంగానే శ్రావణమాసాన్ని అంతా ఆహ్వానిస్తారు ... ఆరాధిస్తారు.

**శ్రావణ మాస విశిష్టత**

శ్రావణ మాసం అంటే శుభ మాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు, నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి ,నాగ పంచమి పుత్రాదా ఏకాదశి ,దామోదర ద్వాదశి ,వరహ జయంతి ఇలా అనేక పండుగలు వస్తాయి. శ్రావణ మాసం చంద్రుడి మాసం కూడా, చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసము. ఈ మాసమందు రవి సంచరించు నక్షత్రముల ప్రభావము చంద్రుని మూలకముగా మన మీద ప్రభావం చూపును. చంద్రుని చార నుంచి జరగబోవు దుష్ఫలితాలను నివారించుటకు, మంచి కలిగించుటకు, ధర్మాచరణములను పండుగగా ఆచరించడం నియమమైనది.

మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి పరమార్ధము వైపు మనస్సును త్రిప్పుకొని మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనారోగ్యముల నుండి తప్పించుకొను టకు, మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసంలో వచ్చే పండుగలలో నిర్దేశించిన ఆచారా లను పాటించడం ముఖ్యోద్దేశమైనది. ఈ మాసంలో వచ్చే సోమవారాలలో శివ భక్తులు ఉపవాసాలుంటారు. దీక్షతో ఉపవాసం ఉండి, శివుడికి అన్ని రకాల అభిషేకాలు నిర్వహిస్తారు. పార్వతి దేవికి కుంకుమ పూజ చేస్తే ఐదవతనం కలకాలం నిలుస్తుందని భక్తులు ప్రగాడంగా నమ్ముతారు శ్రావణ మంగళవారం శ్రీ కృష్ణుడు ద్రౌపదీదేవికి, నారద మునీంద్రుడు సావిత్రిదేవికి ఉపదేశించిన మంగళగౌరి వ్రతము ఈ మాసం లో ఆచరించడం ఎంతో ప్రాసస్థ్యమైనవి. మంగళగౌరి కటాక్షం ఏ స్త్రీల పై ఉంటుందో వారికి వైధవ్య బాధ ఉండదు. సర్వవిధ సౌభాగ్యాలతో వారు వర్ధిల్లుతారు.

**శ్రావణ శుక్రవారం**

ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారంనాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. వరలక్ష్మి దేవిని షోడసోపచారాలతో పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, అయిదవతనం, సంతానాభివృద్ధి కలకాలం ఉంటాయని పెద్దలు చెప్పారు.

లక్ష్మి దేవి భక్త సులభురాలు. ధనం, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, బలం ఈ అష్ట శక్తులని అష్టలక్ష్ములుగా ఆరాధి స్తాము. శ్రీ మహావిష్ణువు లోకాలన్నింటిని రక్షించే వాడు, ఈ శక్తులన్నీ ఈయన ద్వారా ప్రసరించేవే.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# అక్టోబరు 2కు ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటన

## కలెక్టర్ శశిధర్



గుంటూరు : జిల్లాలో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి స్థాయిలో నిర్మించాలని జిల్లా కలెక్టరు కోన శశిధర్ తెలిపారు. కలెక్టరేట్ నుంచి మండలాల అధికారులతో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అక్టోబరు 2వ తేదీ నాటికి బహిరంగ మల విసర్జన లేని గ్రామ పంచాయతీలతో పాటు జిల్లాను కూడా ప్రకటించేందుకు పూర్తి స్థాయిలో మరుగుదొడ్లను నిర్మించి వినియోగించేలా చూడాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఇవ్వటంతో పాటు జియో ట్యాగ్‌ను ఏడు రోజుల్లో చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి లక్ష్యాలు సాధించే వరకు ఎవరికీ ఎలాంటి సెలవులు మంజూరు చేసేది లేదని స్పష్టం చేశారు. ఇసుక, ఇతర నిర్మాణ సామగ్రి మండలాలకు చేరుతున్నదీ? లేనిదీ? అడిగి పరిష్కరిం చుకోవాలన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణాల విషయంలో అలసత్వంతో వ్యవహరించటం తగదన్నారు. మండల సిబ్బందిపై ఎప్పటికపుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్‌కు చెందిన డివిజన్ల ఈఈలు మరుగుదొడ్ల నిర్మాణాల బాధ్యతలను పర్యవేక్షించడం లేదని కలెక్టరు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలపై బాధ్యతలను వదిలేసి మీరేమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇకపై బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా ఎస్‌ఈ భానుప్రసాద్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసులు, జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# చోదకులు బాధ్యతగా ఉండాలి

గుంటూరు: విద్యార్థులను తరలించే పాఠశాలల బస్సులు, ఆటోల చోదకులు బాధ్యతగా వ్యవహరించాలని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు కోరారు. బాపట్లలో ఓ పాఠశాల బస్సు డ్రైవర్ మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు వచ్చిన సమాచారంపై రూరల్ ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలను తీసుకెళ్లే బస్సును నడిపే సమయంలో, అదీ పొద్దుపొద్దునే మద్యం తాగడంపై మండిపడ్డారు. బాపట్ల ఇన్‌ఛార్జి డీఎస్పీ సుధాకర్‌ను ఘటనా స్థలికి వెళ్లి, చోదకుడిని అరెస్టు చేసి, మద్యం శాతం పరిశీలించాలని ఆదేశించారు. డీఎస్పీ వెంటనే బస్సు డ్రె%వర్ సురేంద్రనాథ్‌ను అరెస్టు చేసి, శ్వాస పరీక్షలు జరపగా, 206% మద్యం సేవించినట్లు తేలిందని ఎస్పీకి తెలిపారు. సాధారణంగా 30% మద్యం తాగి వాహనాలు నడిపితేనే వెంటనే కేసు నమోదు చేస్తారు. అలాంటిది 206% మద్యం తాగి, అంతమంది చిన్నపిల్లలున్న బస్సును చోదకుడు నడపటం దారుణమని రూరల్ ఎస్పీ అన్నారు. ఆ చోదకుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి నెలరోజులు జైలు శిక్షతో పాటు రూ.2 వేలు అపరాధ రుసుం విధించారు. రుసుం చెల్లించని పక్షంలో మరో నెల రోజులు జైలుశిక్ష అమలు చేయాలని ఆదేశించారు.

నిబంధనలు అతిక్రమంచి ఉదయం 7 గంటలకే మద్యం దుకాణాన్ని తెరిచిన నిర్వాహకులపై కేసు నమోదు చేయాలని రూరల్ ఎస్పీ ఆదేశించారు. వెంటనే డీఎస్పీ సుధాకర్ మద్యం దుకాణంపై కేసు నమోదు చేసి, దాన్ని రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు నివేదిక పంపడానికి తగు చర్యలు తీసుకున్నారు.

# ఆంధ్ర మహాభాగవతం- సఖ్యభక్తి గ్రంథావిష్కరణ



గుంటూరు : శ్రీలలితా స్వరమాధురి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బృందావనగార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆంధ్ర మహాభాగవతం- సఖ్యభక్తి గ్రంథావిష్కరణ సభ జరిగింది. డాక్టర్ మైలవరపు లలితకుమారి రచించిన గ్రంథావిష్కరణ సభకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఎస్.గంగప్ప అధ్యక్షత వహించారు. రాష్ట్ర పాలన సంస్థ సంచాలకుడు తిలకపాటి విజయ రాఘవాచార్యులు గ్రంథాన్ని ఆవిష్కరించారు. జిల్లాపరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారి సోమేపల్లి వెంకటసుబ్బయ్య, డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయికి, ఎం.వి.సత్యవతి, డాక్టర్ రామడుగు వెంకటేశ్వర శర్మ, డాక్టర్ వెలివోలు నాగరాజ్యలక్ష్మి తదితరులు గ్రంథంలోని విశేషాలను భాగవత ప్రాముఖ్యాన్ని, నవవిధ భక్తులలో సఖ్య భక్తి ప్రత్యేకతను వివరించి చెప్పారు.

తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్.మస్తానయ్య జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు ప్రోత్సాహం అవసరం

శ్రీకాళహస్తి : చిన్నపాటి పరిశ్రమల ఏర్పాటుతోనే స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయంటూ రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల వ్యాపారాల అభివృద్ధి సంస్థ (ఎస్‌ఎస్‌ఈడీసీ) ఛైర్మన్ బి.వి.రామారావు అన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం ఇక్కడకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి సమీపంలోని త్రినేత్ర అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు కావాలంటే ఔత్సాహికులకు ప్రోత్సాహం కల్పించాలని కోరారు. ఆసక్తి ఉన్న వాళ్లకు ప్రభుత్వపరంగా ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాల గురించి అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ఆ పరిస్థితి లేకపోవడంతో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ప్రగతి కుంటుపడుతోందన్నారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ముద్ర పథకాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకం ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేయదల్చిన వాళ్లకు ప్రభుత్వం రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు ఎలాంటి షరతులు లేకుండా రుణాన్ని పొందే అవకాశాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ఇక సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయదల్చిన వారికి ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు ఎలాంటి హామీ లేకుండా ప్రాజెక్టు వె%బాల్టి మీద.. రుణాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత, పరిశ్రమల ఏర్పాటు విషయంలో ఆసక్తి కల్గిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లాభదాయక ప్రాజెక్టులతో వస్తే 15 రోజుల్లోనే రుణాలు ఇప్పించే బాధ్యత తమదేనని పేర్కొన్నారు. పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో 13 జిల్లాలకు సంబంధించి మూడ ప్రాంతీయ సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. విశాఖపట్నం, గుంటూరులో పూర్తయ్యాయని, బుధవారం తిరుపతిలోని భీమాస్ ప్యారడె%జ్‌లో ప్రాంతీయ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగు జిల్లాల్లోని వివిధ బ్యాంకు ఉన్నతాధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు పలువురు హాజరవుతున్నట్లు వివరించారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పరిశ్రమలకు రావాల్సిన రాయితీలు విడుదల చేయకపోవడంతో నష్టాన్ని చవిచూస్తున్నారని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నిర్వహించే వాళ్లకు 500 గజాల స్థలం, రూ.25 లక్షలు పైబడి పరిశ్రమలు ఏర్పాటుచేసే వాళ్లకు వెయ్యి, 2 వేల గజాల స్థలాలను ఉచితంగా ఇవ్వాలని, ధరావత్తు లేకుండా విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని, అవసరమైన నీటిని ప్రభుత్వమే అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీని కలసి చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు తమవంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

# నేడు విద్యా సంస్థల బంద్‌కు పిలుపు

కడప : రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10వ తేదీన చేయ తలపెట్టిన రాష్ట్రబంద్‌కు విద్యాసంస్థలు సహకరించాలని విద్యార్థిలోకం పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. నగరంలోని పలు పాఠశాలలు, విద్యాసంస్థలలో బంద్‌కు సహకరించాలని కోరుతూ పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రపన్నిందని విమర్శించారు. పాఠశాలలు, హాస్టళ్లను మూసివేస్తూ తల్లిదండ్రులు, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి అంకన్న, ఏఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్షుడు జగన్‌నాయక్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు పవన్‌కల్యాణ్, పీడీఎస్‌యూ నాయకులు నాగేంద్ర, అమీర్, మహేష్ పాల్గొన్నారు.

## మాచర్ల రహదారులకు రూ.19 కోట్లు విడుదల

గుంటూరు : మాచర్ల నియోజకవర్గంలో వివిధ గ్రామ పంచాయతీలకు రహదారుల సౌకర్యం కల్పించేందుకు తాను పంపిన రూ.19 కోట్లు ప్రతిపాదనలకు మంత్రి నారా లోకేష్ ఆమోదం తెలిపారని తెదేపా నాయకులు రాయపాటి రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయంలో మంత్రి లోకేష్‌ను ఆయన కలిశానన్నారు. మాచర్ల నియోజకవర్గంలోని రహదారులు అధ్వానంగా ఉన్నాయని, వెంటనే నిధులు మంజురు చేయాలని ప్రతిపాదనలను ఆయనకు అందజేశానన్నారు.

# అర్హులందరికీ సూక్ష్మ నీటి సేద్యం పరికరాలు

## ఏపీఎంఐపీ కమిషనర్ చిరంజీవి చౌదరి

కడప : అర్హులైన రైతులందరి పొలాల్లో సూక్ష్మ సేద్య పరికరాలు అమర్చాలని ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి అన్నారు. కలెక్టరేట్‌లోని దృమాస మందిరంలో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్ష (దృమాస)లో ఆయన మాట్లాడారు. గత ఏడాది ఇచ్చిన లక్ష్యంలో మిగిలిన లక్ష్యాన్ని వచ్చే నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. రైతుల పొలాల్లోకి పరికరాలు తరలించి బిగించి వాడుకలోకి తీసుకు రావాలన్నారు. అదే విధంగా ఈ ఏడాది ఇచ్చిన 28,200 హెక్టార్ల లక్ష్యాన్ని కూడా అర్హులైన రైతులకు ఇవ్వాలన్నారు. ప్రాథమిక సర్వే చేసి రైతులకు ఇవ్వాలన్నారు. జీఎస్‌టీపై స్పష్టత వచ్చాక పథకం అమలు చేయాలని సూచించారు.

జిల్లాకు కేటాయించిన సంబంధిత సంస్థలు తమకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ కాలం వచ్చినందున అర్హులైన రైతులందరికీ ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

కార్య క్రమంలో జిల్లా ఏపీఎంఐపీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రగతి సాధ్యం

## కలెక్టర్ బాబూరావు నాయుడు

కడప : ప్రగతిలో అందరూ భాగస్వాములైతే బాగుంటుందని, ఎవరో ఏదో చేస్తారని ఎదురు చూడకుండా పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించి ఆఫీసర్స్ క్లబ్‌ను అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ఆయన మొక్కలు నాటి, రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విశాఖతో సమానంగా కడప క్లబ్ అన్ని హంగులతో బాగుందని కితాబిచ్చారు. గతంలో పనిచేసిన కలెక్టర్లు అభివృద్ధికి బాటలు వేశారని ప్రస్తుతం మరికొన్ని కొత్త కార్యక్రమాలను ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో క్లబ్‌కు వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఇందుకోసం సంబంధిత ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాన్నారు.

ఇవన్నీ క్రమశిక్షణతో ఉండాలని, నియమ నిబంధనల ప్రకారం అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. అనంతరం కాసేపు బిలియర్డ్స్ ఆడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సింథటిక్ మ్యాట్‌లో షటిల్ ఆడారు.

# ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులను సకాలంలో వినియోగించండి

## సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మోక్షేశ్వరుడు



కడప :జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్‌ఆర్‌హెచ్‌ఎం) నిధులు మురిగిపోకుండా సకాలంలో వినియోగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మోక్షేశ్వరుడు స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన ప్రాథమిక వె%ద్య కేంద్రాల్లోని సీనియర్ అసిస్టెంట్లు, ఎయిడ్స్ విభాగం ఉద్యోగులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలతో కలిపి ఇప్పటి వరకు రూ.3.56 కోట్ల ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ నెల 12న అన్ని ప్రాథమిక వె%ద్య ఆరోగ్య కేంద్రాల్లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీల సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులను ఖర్చు చేయటానికి ఆసుపత్రి అభివృద్ధి కమిటీల్లో తీర్మానాలు చేయాలని చెప్పారు. పీహెచ్‌సీల్లో దుప్పట్ల కొనుగోలు, కాన్పుల గదిలో వసతులను మెరుగుపరచటానికి, శుద్ధి చేసిన తాగునీటిని ఇవ్వటానికి విద్యుదీకరణకు ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులను ఖర్చు చేయాలన్నారు. నెల రోజుల్లోపు అన్ని ప్రాథమిక వె%ద్య ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులను పూర్తిగా ఖర్చు చేయాలని చెప్పారు. బయోమెట్రిక్ పరికరాలను సీనియర్ అసిస్టెంట్ల ఆధీనంలో ఉంచుకోవాలన్నారు. అన్ని వైద్యశాలల్లో ఇంటర్‌నెట్ సదుపాయం కోసం ఏడాది ప్యాకేజీ తీసుకోవాలని తెలిపారు. ఎయిడ్స్ సోకిన రోగులకు కచ్చితంగా క్షయ నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు. జూన్ నెలలో జిల్లాలో 4 వేల మందికి హెచ్‌ఐవి నిర్ధారణ పరీక్షలు చేయగా జులైలో 5 వేల మందికి పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ప్రొద్దుటూరు ఏఆర్‌టీ కేంద్రం ఉంచి 250 మందికి ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించారన్నారు. ఏఆర్‌టీ కేంద్రాల్లో మందులను తీసుకుంటూ మానివేసిన వారి సంఖ్య 15 శాతం వరకు ఉందని చెప్పారు. మందులు తీసుకోని 15 శాతం మంది రోగుల్లో 30 శాతం చనిపోయారని, 30 శాతం మంది ఇతర ప్రాంతాలకు వెళ్లారని, మిగిలిన వారు సైడ్ ఎఫెక్ట్స్ వల్ల మందులు మానేశారన్నారు. మందులు తీసుకోని వారిపై దృష్టి సారించాలని ఆ విభాగానికి చెందిన సిబ్బందిని ఆదేశించారు. ఎయిడ్స్ ఉన్న వారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు అధికమని అందువల్ల ప్రతి హెచ్‌ఐవీ రోగికి తప్పనిసరిగా క్షయ నిర్ధారణ పరీక్షలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వర్, డాక్టర్ చిరంజీవిరెడ్డి, డీపీవో భాస్కర్, ఏఆర్‌టీ విభాగం వైద్యాధికారి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో కంప్యూటర్ పరిజ్ఞానం పెంపునకు చేయూత

నరసరావుపేట : ఆధునిక యుగంలో సాంకేతికత పరుగులు తీస్తోంది. కంప్యూటర్ అవసరం నానాటికీ పెరిగిపోతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు డిజిటల్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లోనూ దీనిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులు ఆధునిక విద్యా బోధన దిశగా అడుగులు వేస్తున్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణ తరగతులు నిర్వహించారు. దీనిద్వారా ఉపాధ్యాయులకు సాంకేతికతను అందిపుచ్చుకుని పాఠ్యాంశాల బోధన సాగించేలా అవగాహన కల్పించారు. పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించి తద్వారా మంచి భవిష్యత్తును అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ముందుకెళుతోంది. ఇందుకోసం దాతల సహకారం తీసుకుంటుంది. జిల్లాలోని యల్లమంద జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం మందడంలోని జడ్పీ పాఠశాలకు హెచ్‌పీ కంపెనీ వారు కంటైనర్ రూపంలో డిజిటల్ తరగతులను అందజేశారు. కంటైనర్ల ద్వారా పరిశ్రమల్లో తయారైన వస్తువులను తదితర వాటిని ఒకచోట నుంచి మరోచోటకి తరలిస్తుంటారు. ఇది అందరికి తెలిసిన విషయమే. కాని కంటైనర్‌నే డిజిటల్ తరగతి గదులుగా మార్పు చేసి, అందులో అన్ని సౌకర్యాలను సమకూర్చి అందజేయడం విశేషం. ఒక ప్రాజెక్టు విలువ రూ. 25 లక్షలు. రెండు పాఠశాలలకు కలిపి రూ. 50 లక్షల విలువచేసే డిజిటల్ తరగతి గదుల వసతి అందుబాటులోకి వచ్చింది. వీటితోపాటు నరసరావు పేట మండలంలోని ఉప్పలపాడు, ములకలూరు, జొన్నలగడ్డ పాఠశాలలకు మూడు కంప్యూటర్ల చొప్పున అందజేశారు. ఏడాది పాటు శిక్షకుడుని కూడా హెచ్‌పీ కంపెనీ వారే ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. డాంగిల్ అనే పరికరాన్ని అమర్చడం ద్వారా ఒకచోట నుంచే మిగిలిన పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను పని చేయించి, అధునాతన పద్ధతిలో డిజిటల్ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. నెలాఖరుకు ఇవి విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి.

వసతి సమకూరిందిలా..

యల్లమంద జడ్పీ పాఠశాలకు ఇలాంటి డిజిటల్ తరగతి గదులు రావటం వూహించని పరిణామం. డె%రెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో ములకలూరుకు చెందిన కంచేటి మోహన్ పనిచేస్తున్నారు. పాఠశాల పని నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన ప్రధానోపాధ్యాయునికి ఇటీవల ఆయనతో పరిచయమైంది. ఒకరోజు హెచ్‌పీ కంపెనీ వారు సామాజిక కార్యక్రమంలో భాగంగా డిజిటల్ తరగతులను అందజేసేందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయానికి వెళ్లారు. స్వస్థలం మీద ఉన్న ప్రేమతో వెనుకబడిన ప్రాంతమైన నరసరావుపేట ప్రాంతానికి ఒక ప్రాజెక్టును ఇవ్వాలని వారిని కోరారు. వెంటనే ప్రధానోపాధ్యాయునికి ఫోన్ చేసి యల్లమందలో డిజిటల్ తరగతులు అందు బాటులో ఉన్నాయా అని అడిగారు. లేవని చెప్ప టంతో ఆ ప్రాజెక్టు పాఠశాలకు మంజూరు అయ్యేలా చూశారు. అలాగే మరికొన్ని పాఠశాలలకు వీరిద్వారా కంప్యూటర్లను ఇప్పించే ఏర్పాటు చేశారు. ఈ అవకాశం పాఠశాలకు దక్కటంలో ఉపవిద్యా శాఖాధికారి సహకారం ఉంది.

డిజిటల్ తరగతి గదిలో సౌకర్యాలు

కంటైనర్‌నే డిజిటల్ తరగతి గదిగా రూపొం దించారు. ఇందులో అన్ని సౌకర్యాలను కల్పించారు. మొత్తం 16 కంప్యూటర్లను అమర్చారు. విద్యార్థులు కూర్చొని వీటిని ఆపరేటర్ చేసేందుకు వీలుగా కుర్చీలను ఏర్పాటు చేశారు. ఏసీలను బిగించారు. వీటితోపాటు టీవీని అందుబాటులో ఉంచారు. కంటైనర్ లోపల ఇరువె%పులా గాలి కోసం ఏడు ఫ్యాన్లను ఏర్పాటు చేశారు. ఆధునాతన హంగులతో దీనిని తీర్చిదిద్దారు. లోపలికి వెళితే బయట ప్రపంచాన్ని మరిచిపోయి, అక్కడే ఉండిపోవాలని అనిపించేలా డిజిటల్ గది ఉంది. దీని ద్వారా పిల్లలను ఆకర్షించి, పాఠశాలను మరింత బలోపేతం చేసేం దుకు ఉపయోగపడుతుంది. పాఠశాల ఆవరణలో కంటైనర్‌ను ఉంచారు. అయితే పాఠశాలకు ప్రహరీ కూడా సరిగా లేదు. దీంతో దీని భద్రతపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఏదైనా దీనిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులతోపాటు, ఉపాధ్యాయులపై ఉంది.

చదివిన అంశాలకన్నా బొమ్మల రూపంలో చూసేవి ఎక్కువ కాలం గుర్తుంటాయి. డిజిటల్ తరగతులు అందుబాటులోకి రావటం మాకు చాలా ఆనందంగా ఉంది. ఎప్పుడు ప్రారంభిస్తారా అని ఎదురు చూస్తున్నాం. దీనివల్ల కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవచ్చు. ఆన్‌లైన్ విధానంపై అవగాహన కలుగు తుంది. మాకు తెలియని సమాచారాన్ని ఆన్‌లైన్ ద్వారా సేకరించు కోవచ్చు. తెలియని అనేక విషయాలను దీని ద్వారా తెలుసుకునే వీలు కలుగుతుంది.

# అమరావతి శిల్ప సౌందర్యం పరిశీలన



అమరావతి : యూఎస్‌లోని న్యూయార్క్ మెట్రోపాలిటన్ మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ జాన్‌గై అమరావతి పురావస్తు ప్రదర్శనశాలను తిలకించి ఇక్కడి శిల్ప సౌందర్యాన్ని వీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఆహ్వానం మేరకు వచ్చిన ఈయనకు ప్రముఖ బౌద్ధ పరిశోధకులు, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతిల సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి సాదరంగా స్వాగతం పలికి పురావస్తు సంపద విశేషాలను వివరించారు. ముందుగా స్థానిక కేంద్ర పురావస్తు ప్రదర్శనశాలకు ఆహ్వానించి ఆంధ్రులకు వారసత్వ చిహ్నాలుగా ఉన్న శాసనాలు, శిల్పాలను క్షుణ్ణంగా తిలకింపజేశారు. వారసత్వ మ్యూజియం, ధ్యానబుద్ధ ప్రాజెక్టులను సందర్శింపజేసి వాటి ప్రాధాన్యాన్ని తెలియజెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ జాన్‌గై మాట్లాడుతూ 2018లో న్యూయార్క్‌లో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్ చారిత్రక శిల్పకళా ప్రదర్శన కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన అధ్యయనంలో భాగంగానే తానీ పర్యటన చేపట్టినట్టు తెలిపారు.

# కొవ్వు కరిగించే జీలకర్ర



ప్రతీరోజూ మనం వండుకునే పప్పు లేదా ఇతర కాయగూర వంటల్లో జీలకర్రను కలుపుతాం. కేవలం ఫ్లేవర్ కోసమే దీనిని కలుపుతారని చాలా మంది అనుకుంటారు. కాని దీని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిస్తే ఆశ్చర్యం కలగడం ఖాయం. ముఖ్యంగా బరువు తగ్గించడంలో జీలకర్ర గణనీయమైన పాత్ర పోషిస్తుందట.

శరీరంలో కొవ్వు శాతాన్ని తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించ గల సత్తా జీలకర్రకు ఉందట. జీలకర్రలో థైమోల్ అనే రసాయనంతోపాటు ఉండే కొన్ని ముఖ్యమైన ఆయిల్స్ శరీరంలో ఉండే కొవ్వును తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయట. అలాగే జీర్ణప్రక్రియను సులభతరం చేస్తాయట.

ఒక గ్లాస్ నీటికి ఒక టీ స్పూన్ జీలకర్ర కలిపి వేడి చేయాలి. ఆ నీరు బ్రౌన్ కలర్‌లోకి మారిన తర్వాత దాన్ని తిరిగి చల్లబర్చి తాగాలి. ఇలా రోజుకు మూడు సార్లు తాగితే డైజేషన్ సులభంగా అవుతుంది. అంతేకాకుండా బరువు తగ్గడం కూడా సులభమవుతుంది.

ఉదయాన్నే తాగే కాఫీలో ఓ స్పూను బట్టర్ (వెన్న)కలుపుకుని తాగితే బరువు తగ్గడానికి అవకాశం ఉంది అంటున్నారు పరిశోధకులు. వెన్న తింటే లావెక్కుతారు కదా? అన్న అనుమానాన్ని వారు కొట్టిపారేస్తున్నారు. కాఫీలో వెన్న కలుపుకుని తాగడం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంటుందనీ, కనీసం మరోసారి కాఫీ తాగాలనే కోరిక కూడా కలగదనీ వారు చెబుతున్నారు. దీని వల్ల అదనపు క్యాలరీల బెడద తగ్గుతుందని కూడా వారు స్పష్టం చేస్తున్నారు.

# బరువు తగ్గించే బట్టర్ కాఫీ



ఇదే విషయంపై కొంత మంది ఊబకాయుల మీద వారు పరిశోధనలు నిర్వహించారు. సుమారు వంద మందిని రెండు గ్రూపులుగా విభజించి ఒక గ్రూపు వారికి వెన్న కలిపిన కాఫీని, మరొకరికి మామూలు కాఫీని ఇచ్చారు. కొన్ని నెలల అనంతరం రెండు గ్రూపుల బరువును పరిశీలించగా వెన్నకాఫీ తాగిన వారి బరువులో స్వల్ప మార్పు కనిపించగా, మామూలు కాఫీ తాగిన వారు కొద్దిగా బరువు పెరగడాన్ని వారు గుర్తించారు. వెన్న కాఫీ తాగిన వారిలో ఆహారం తీసుకోవాలన్న కోరిక కలగకపోవడం, గతం కన్నా వారి మెదడు చురుకుగా పనిచేయడాన్ని వారు కనుగొన్నారు. వెన్న కాఫీలో చక్కెరకు బదులుగా వెన్న కలుపుకోవాలనీ, అది కూడా వెన్న కలిపిన వెంటనే కాఫీ తాగేయాలనీ, నెయ్యి పైకి తేలేంత వరకూ ఆగకూడదనీ వారు సూచిస్తున్నారు.

# హాయిగా నిదురపో...

నిద్ర మనలోని చికాకులన్నింటినీ తరిమేసే అద్భుత ఔషధం. కానీ కొందరు నిద్రలేమితో సతమతమవుతుంటారు. సాధారణంగా ప్రతీవ్యక్తికీ ఆరునుండి ఎనిమిది గంటల నిద్ర అవసరం. అయితే స్త్రీలకు మరోగంట అదనంగా నిద్ర అవసరం. ఇది పరిశోధనల్లో తేలిన అంశం. ఆడవారికి శ్రమతో పాటు ఆందోళనా అధికంగానే ఉంటుంది. కాబట్టి కాస్త ఎక్కువ నిద్రే అవసరం. వీరు నిద్రపోయే సమయంలో కనీసం పదిహేను నిమిషాలు తగ్గినా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాల్సివస్తుంది. అదే గంటల తరబడి నిద్రని వాయిదా వేస్తూ పోతే ఒత్తిడి ఎక్కువవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

నిద్రలేమితో బాధపడేవారు కొన్ని చిట్కాలను పాటిస్తే నిద్రరాకపోవడమన్న సమస్య ఉండదు. నిద్రలేమి వల్ల ఊబకాయం వచ్చే అవకాశాలు ఉంటాయి. పడుకునే సమయంలో కాఫీ, టీ సేవించ కూడదు. ఒకసారి టీ తాగితే దాని ప్రభావం మూడు గంటల వరకు ఉంటుంది. వాటిలో ఉండే కొన్ని రకాల పదార్థాలు సరైన నిద్రకు భంగం కలిగిస్తాయి.

మధ్యాహ్నం నిద్రపోవడం మానివేయాలి. ఈ నిద్ర రాత్రిపూట నిద్రని దెబ్బతీస్తుంది.

ప్రతిరోజు క్రమం తప్పకుండా కొన్ని ఆరోగ్యసూత్రాలను పాటిస్తే సక్రమమైన నిద్ర ఉంటుంది.ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ చేయడం, క్రమం తప్పకుండా యోగా చేస్తే శరీరం ఫిట్‌గా ఉండటమే కాకుండా సుఖంగా నిద్రపోవడానికి కూడా సహాయం చేస్తుంది.

భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం సరైన పద్ధతి కాదు. దానివల్ల తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక భోజనం చేసిన తర్వాత కొంతసమయం నడవడం వంటివి చేస్తే ఆరోగ్యానికి మంచిది.

భోజనవేళలను సరిగా పాటించాలి. లేకపోతే దీనివల్ల ఆజీర్ణం వంటి సమస్యలు తలెత్తి నిద్రమీద దాని ప్రభావం చూపుతుంది. అందుకే సమయానుకూలంగా భోజనం చేయడం ద్వారా నిద్రలేమిని కొంత వరకు అరికట్టవచ్చు.

ఆడవారు ఇంటి పనులు చేసి ఎక్కువగా అలసిపోతుంటారు. ఇటువంటి వారు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి.దానివల్ల వారికి మంచి నిద్ర పడుతుంది.




# ఏయే సమయాల్లో మన శరీరంలో ఏమేం జరుగుతుందో తెలుసా...?!!



మనం అనేక రకాల పనులను నిత్యం టైం ప్రకారం చేస్తుంటాం. అయితే మనం ఏ పని చేసినా దానికి ఒక టైమంటూ ఉంటుంది. కానీ మన శరీరం కూడా ఒక నిర్దిష్టమైన సమయాన్ని పాటిస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే. మన శరీరం కూడా తనలో జరిగే జీవక్రియలకు ఒక్కో సమయాన్ని కేటాయిస్తుంది. ఆ సమయంలో ఆయా అవయవాలు యాక్టివ్‌గా పనిచేస్తాయి. దీనివల్ల మనం ఆరోగ్యంగా ఉంటాము. అయితే మన శరీర అవయవాలు యాక్టివ్‌గా ఉన్న సమయంలో వాటికి విరుద్ధంగా మనం చేసే కొన్ని పనుల వల్ల ఆయా భాగాలపై ఒత్తిడి పెరిగి మనకు అనారోగ్యం కలుగుతుంది.

- ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య సమయంలో పెద్ద పేగు యాక్టివ్‌గా ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకి పంపే పనిలో అది మునిగి ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో మనం ఎంత వీలైతే అంత ఎక్కువగా నీటిని తాగాలి. వాకింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు చేయాలి. కాఫీ, టీ వంటివి అస్సలు తాగకూడదు.
- ఉదయం 7 నుంచి 9 మధ్య ప్రోటీన్లు, తక్కువ పిండి పదార్థాలు కలిగిన ఆహారం, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఆహారాన్ని, పండ్లను ఈ సమయంలో బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవాలి. దీనివల్ల మన శరీరానికి కావల్సిన పోషకాలు ఎక్కువగా ఉదయమే అందుతాయి.
- ఉదయం 9 నుంచి 11 మధ్య సమయంలో మన శరీరంలోని ప్లీహం ఉత్తేజంగా ఉంటుంది. అది మన శరరీంలో జరిగే జీవక్రియలను గాడిలో పెడుతుంది. ఉదయం మనం తిన్న ఆహారం నుంచి పోషకాలను శరీరం గ్రహించేలా చేస్తుంది.
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య సమయంలో మన గుండె ఉత్తేజంగా పనిచేస్తుంది. శరీర భాగాలకు రక్తం బాగా సరఫరా అయ్యేలా చూస్తుంది. దీని వల్ల శరీర కణాలకు శక్తి అందుతుంది.
- మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల సమయంలో చిన్నపేగులు అలర్ట్‌గా ఉండి బాగా పనిచేస్తాయి. మనం తిన్న బ్రేక్‌ఫాస్ట్, లంచ్‌ల జీర?ప్రక్రియను ముగిస్తుంటాయి.
- మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల సమయంలో మన మూత్రాశయం యాక్టివ్‌గా పనిచేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకి పంపే పనిలో ఉంటుంది. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగాలి.
- సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల సమయంలో మన కిడ్నీలు బాగా చురుగ్గా పనిచేస్తాయి. రక్తాన్ని వడబోయడం, వ్యర్థాలను మూత్రాశయానికి పంపడం వంటి కార్యక్రమాలను చేస్తాయి.
- రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య సమయంలో పెరికార్డియం ఉత్తేజంగా ఉంటుంది. ఈ టైంలో రాత్రి భోజనాన్ని కచ్చితంగా ముగించాలి. మెదడు, ప్రత్యుత్పత్తి అవయవాలను పెరికార్డియం ఈ సమయంలో యాక్టివేట్ చేస్తుంది.
- రాత్రి 9 తర్వాత నుంచి 11 గంటల మధ్య సమయంలో భోజనం అస్సలు చేయకూడదు. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథులు ఇప్పుడు బాగా పనిచేస్తాయి. ఇవి శరీర మెటబాలిజం ప్రక్రియను చురుగ్గా సాగేలా చేస్తాయి. శరీర ఉషో?గ్రతను క్రమబద్ధీకరిస్తాయి. కణాలకు శక్తి అందేలా చూస్తాయి.
- రాత్రి 11 నుంచి 1 గంట మధ్య సమయంలో మూత్రాశయం యాక్టివ్‌గా ఉంటుంది. గాల్ స్టోన్స్ వంటివి ఉన్నవారికి ఈ సమయంలో సాధారణంగా నొప్పి వస్తుంటుంది.
- రాత్రి 1 నుంచి ఉదయం 3 మధ్య సమయంలో కాలేయం చురుగ్గా ఉంటుంది. అప్పుడు మేల్కొని ఉంటే లివర్ పనితనం దెబ్బతింటుంది. కాబట్టి ఈ సమయంలో ఖచ్చితంగా నిద్రపోవాల్సిందే. లేదంటే కాలేయం సరిగ్గా పనిచేయదు. వ్యర్థాలు బయటికి వెళ్లవు.
- ఉదయం 3 నుంచి 5 మధ్యలో ఊపిరితిత్తులు యాక్టివ్‌గా ఉంటాయి. ఆ సమయంలో దగ్గు వస్తుందంటే ఊపిరితిత్తులు విష పదార్థాలను బయటకు పంపుతున్నాయని అర్థం చేసుకోవాలి.

# అల్లం నీటిని తాగండి.. సులభంగా బరువు తగ్గండి..!



గోదావరీ నదికి భారీగా వరదనీరు.. పెరిగిన నీటిమట్టం.. ప్రమాద హెచ్చరికలు దానిమ్మ తొక్కతో చుండ్రుకు చెక్... పండ్ల తొక్కలతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో ! యూరో కప్ ఫైనల్ : ఓడిన ఫ్రాన్స్... జీర్ణించుకోలని ఫ్యాన్స్... ఈఫిల్ టవర్ వద్ద బీభత్సం! ఉప్పునీటితో ప్రయోజనాలెన్నో... బరువు కూడా తగ్గొచ్చు! విరాట్ కోహ్లీ తాగే నీరు లీటరు ఖరీదు రూ.600.. ఆ నీటి ప్రత్యేకత ఏంటి? సులువుగా బ్రువు తగ్డానికి నానా క్ష్టాలు ప్డుతున్నారా...అయితే మ్న రోజూ వారీ డైట్‌లో చేసుకునే చిన్న చిన్న మార్పులు మంచి ఫలితాన్నిస్తుంది. నిత్యం వంటల్లో ఉపయోగించే ఆహారపదార్థాలతోనే సులువుగా బరువు తగ్గించుకోవచ్చు. ఘాటుగా ఉండే అల్లంలో ఎన్నో రకాలైన ఔషధ గుణాలున్నాయి. ఇందులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ వంటి ధర్మాలతోపాటు ఎన్నో రకాల విటమిన్స్, మినరల్స్, ఇతర పోషకాలు అల్లంలో ఉన్నాయి. అంతేకాదు అల్లంలో బరువు తగ్గించే, కొవ్వును కరిగించే గుణాలు కూడా ఉన్నాయని చాలామందికి తెలీదు. అల్లం నీటిని తాగితే సులభంగా బరువు తగ్గొచ్చట. పొట్ట, నడుము, తొడల వంటి భాగాల్లో అధికంగా పేరుకుపోయిన కొవ్వును సులభంగా తగ్గించే గుణం అల్లంలో పుష్కలంగా ఉందట. ఈ క్రమంలో జింజర్ వాటర్‌ను ఎలా తయారు చేసుకోయాలో తెల్సుకుందాం... అల్లాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. అనంతరం ఆ ముక్కలను నీటిలో వేసి మరిగించాలి. ఇలా 10 నిమిషాలు మరిగించి వడకట్టుకోవాలి. ఇలా రెడీ చేసుకున్న నీటిని నిత్యం తాగుతుంటే సులభంగా పేరుకుపోయిన కొవ్వు కరగడం మొదలవుతుంది. అయితే కనీసం 1 లీటరు వరకైనా జింజర్ వాటర్‌ను ప్రతిరోజు తాగాలి.

# షుగర్ ఎక్కువైతే అనర్థమే



రక్తంలో సుగర్ ఎక్కువయితే అది శరీరంలోని కణాల నుంచి నీటిని తీసుకుంటుంటుంది. దాంతో డిహైడ్రేషన్ కలుగుతుంది. అందుకే రక్తంలో సుగర్ ఎక్కువగా ఉన్నవాళ్లు డయాబెటిక్స్ దాహంతో బాధపడుతుంటారు. డయాబెటిస్ ఉన్నవాళ్లు ఆకలితో ఎందుకు అలమటిస్తుంటారంటే ఎంత తిన్నా జీర్ణమైన ఆహారం కణాలకు చేరదు కాబట్టి. వాటితోబాటు మూత్రానికి ఎక్కువసార్లు పోతున్నా, కారణం లేకుండా బరువు తగ్గిపోతున్నా, అలసట, నీరసం ఎక్కువగా ఉన్నా చూపు అలికినట్లున్నా, గాయాలై త్వరగా మానకుండా ఉన్నా, కాళ్లుచేతుల్లో తిమ్మిర్లుగా ఉంటున్నా, వయసు 30 దాటుతున్నా రక్తపరీక్షల ద్వారా డయాబెటిస్ ఉన్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలి. వ్యాధి ఉంటే వైద్యుల సలహా మేరకు జాగ్రత్తపడాలి.

డయాబెటిస్‌ని అదుపులో ఉంచుకోవాలి. లేకపోతే అనర్థాలు అధికం. డయాబెటిస్ జబ్బు కాదు గానీ అన్ని జబ్బులకు మూలం, అదుపులో ఉంచు కోకపోతే. ఆర్టెరీస్ రక్తనాళాలు దెబ్బతింటాయి. ముఖ్యంగా సన్నటి రక్తనాళాలకు ముప్పు ఉంటుంది. ఈ రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఎక్కువ. అలా రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోవడంవల్ల హార్ట్ ఎటాక్ లేక స్ట్రోక్‌లాంటివి రావచ్చు. పెద్ద రక్తనాళాలు మూసుకుపోయే ప్రమాదం ఉంది. కాళ్లలో రక్తనాళాలు దెబ్బతిని, గాంగ్రిన్ లాంటివి కలిగే ప్రమాదాలున్నాయి. అధిక రక్తపోటు కలగవచ్చు. అదీ గుండెకి ప్రమాదమే కదా? ఆహార నియంత్రణ చాలా అవసరం. కొవ్వు పదార్థాల్ని తగ్గించివేయాలి. కడుపునిండా తినకూడదు. ఖాళీ కడుపుతో ఉండకూడదు. నాలుగు గంటలకోసారి కొద్దికొద్దిగా తీసుకోవాలి. డయాబెటిస్‌తో నరాలు దెబ్బతింటాయి. నరాల మీద ఉండే పొర దెబ్బతినడంతో న్యూరోపతి వస్తుంది. రక్తనాళాలు దెబ్బతింటే, వాస్క్యులోపతి అంటారు. పాదవాటి రక్తనాళాలు దెబ్బతిన్నట్లే, పాదవాటి నరాలు దెబ్బతింటాయి. అందుకే పాదాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వారానికొకసారైనా గోరు వెచ్చని నీటిలో పాదాల్ని ఉంచి, తర్వాత శుభ్రంగా తుడవాలి. డయాబెటిస్‌వల్ల ఒక్కోసారి మూత్ర పిండాలు పూర్తిగా దెబ్బతినవచ్చు. డయాబెటిక్ వల్ల రెటినోపతి రావచ్చు. కళ్లలోని రెటీనా దెబ్బతినడంవల్ల ఇది వస్తుంది. ఇన్‌ఫెక్షన్స్ త్వరగా రావచ్చు. క్షణాల్లో వ్యాపించవచ్చు. అంగస్తంభన, నరాలు, రక్తనాళాలు దెబ్బతినడంవల్ల తగ్గి దాంపత్య జీవితం దెబ్బతింటుంది. నరాలు దెబ్బడంవల్ల నొప్పి లేకుండా గుండె నొప్పి లాంటివి వస్తాయి. అందుకే దీనిని సైలెంట్ కిల్లర్ అంటారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని డయాబెటీస్‌ని అదుపులో ఉంచుకోవడం చాలా అవసరం.

# రింగురింగుల జుట్టుతో జాగ్రత్తసుమా!



రింగు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొటిపొడిగా ఉంటుంది.

కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. రింగుల జట్టు ఉన్న వారు షాంపూతో వారానికి ఒక సారైనా తప్పకుండా తలస్నానం చేయాలి. దానివల్ల తలలో చర్మం, వెంట్రుకలు జిడ్డులేకుండా ఉంటాయి. తలస్నానానికి మాయిశ్చరైజింగ్ షాంపూ అయితే మరీ మంచిది. ఇది జుట్టు పొడిపొడిగా ఉంచేందుకు సహకరిస్తుంది. వారంలో వీలనైనన్ని సార్లు షాంపూతో తలస్నానంచేస్తే రింగుల జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా ఉంటుంది. అయితే స్నానం చేసిన తరువాత రింగుల జుట్టును సహజంగానే గాలికి ఆరనివ్వాలి. అలాకాకుండా డ్రయ్యర్‌నుగనుక వాడితే జుట్టు విరిగిపోయే ప్రమాదం ఉంటుంది.

అసలే రింగు రింగులుగా ఉన్న జుట్టు మరింతగా రింగులు తిరగకుండా ఉండేందుకు యాంటిఫ్రిజ్ సిరమ్‌ను ఉపయోగించటం ఉత్తమం. ఈ సిరమ్‌ను జుట్టు కుదుళ్లనుంచీ రాస్తే సరిపోతుంది.

# చిత్రభాను

## అదే నేను సంపాదించుకున్న గొప్ప అవార్డ్!

క్లాస్, మాస్ సినిమాలనే తేడాలేవి నాకు లేవు.కథకు అవసరమైన సంగీతాన్ని అందించడానికే ప్రాధాన్యతనిస్తాను అని అన్నారు దేవిశ్రీప్రసాద్. విలక్షణ స్వరకర్తగా తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తనదైన ప్రత్యేకతను టుకుంటున్నారాయన. జనరంజకమైన బాణీలతో రాక్‌స్టార్‌గా సంగీతప్రియుల నీరాజనాలందుకుంటున్నారు. ఆయన గీతాన్నందించిన తాజా చిత్రం జయ జానకి నాయక. బోయపాటి శ్రీను దర్శకుడు. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా దేవిశ్రీప్రసాద్ పాత్రికేయులతో ముచ్చటించిన విశేషాలివి...



**-జయజానకి నాయకలో సంగీతానికి ఎంతవరకు ప్రాధాన్యముంటుంది. ?**

బోయపాటితో నా కాంబినేషన్‌లో వచ్చిన ప్రతి సినిమాలో పాటలు నేపథ్య సంగీతానికి మంచి పేరు వచ్చింది. సాధారణంగా ఆయన సినిమాల్లో కథా పరిధి ఎక్కువగా ఉంటుంది. అలాంటి కథల్లో నేపథ్య సంగీతం కీలకభూమిక పోషిస్తుంది. అందమైన ప్రేమకథకు తన పంథాలోనే మాస్, కమర్షియల్ హంగుల మేళవింపుతో ఈ కథను సిద్ధం చేశారు బోయపాటి శ్రీను. పాటలు, పోరాట ఘట్టాలు కూడా భావోద్వేగాలతో ముడిపడి ఉంటాయి.

**-బోయపాటి శ్రీను ఎక్కువగా మాస్ సినిమాలు చేశారు. ఆయన ప్రేమకథను వినిపించగానే ఏమనిపించింది?**

చాలా రోజుల క్రితమే ఆయన ఈ కథను వినిపించారు. మాస్ సినిమాలు చేస్తూ వచ్చిన ఆయన ఓ ప్రేమకథను వినిపించగానే సర్‌ప్రైజ్ అయ్యాను.

**-టైటిల్ ఈ కథకు ఎంతవరకు సరిపోతుందని అనుకుంటున్నారు?**

ప్రస్తుతం ప్రేక్షకుల ధోరణి మారింది. కొత్తదనాన్ని వారు కోరుకుంటున్నారు.అత్తారింటికి దారేది సమయంలో త్రివిక్రమ్ ఫోన్ చేసి టైటిల్ ఎలా ఉంది అని అడిగారు. పవన్ ఇమేజ్‌కు ఆ టైటిల్ ఏంటి? సరిపోతుందా అనుకున్నాను. కానీ అందులో తెలియని అందమేదో ఉందనిపించింది. ఆ తర్వాత అదే ట్రెండ్‌గా మారింది. శ్రీమంతుడు సమయంలో కొరటాల శివ టైటిల్ గురించి చెప్పినప్పుడు మహేష్ స్టార్‌డమ్‌కు అది సరైనదేనా అనుకున్నాను. కానీ రెండుసార్లు వినగానే అందరికి నచ్చింది. వాటిలాగే ఈ సినిమా పేరు కూడా మెప్పిస్తుందనే నమ్మకముంది. కథకు సరిపోయే టైటిల్ ఇది.

**-మాస్ కథలకు సంగీతం సమకూర్చడం సంగీత దర్శకులకు ఎంతవరకు ఛాలెంజింగ్‌గా వుంటుంది?**

మాస్, క్లాస్ అనే తేడాలేవి నాకు లేవు. మన జీవితం ఒక్కో రోజు ఒక్కో విధంగా గడుస్తుంది. ఓ రోజు గర్ల్‌ఫ్రెండ్, స్నేహితులు, కుటుంబ సభ్యులతో సంతోషంగా, క్లాస్‌గా గడిచిపోతుంది. మరోరోజు హడావిడిగా ట్రాఫిక్‌లో ఇబ్బందులు పడుతూ ఇతరులపై చిరాకు పడుతూ వెళుతుంది. అదే విధంగా సినిమాల విషయంలో కథకు ఎలాంటి సంగీతం కావాలనేది మాత్రమే చూస్తాను. కథ చెప్పినపుడే ఎక్కడ ఏ పాట ఉండాలో తెలిసిపోతుంది.

**-సుకుమార్, వినాయక్‌తో పాటు చాలా మంది అగ్ర దర్శకులతో మీకు మంచి సాన్నిహిత్యముంది? కథల విషయంలో వారికి సలహాలు ఇస్తుంటారా?**

ప్రతి దర్శకుడు నన్ను నమ్మి కథ చెబుతారు. నా జడ్జిమెంట్‌పై అందరికి నమ్మకం ఎక్కువ. అదే నేను సంపాదించుకున్న గొప్ప అవార్డుగా భావిస్తున్నాను. సుకుమార్, బోయపాటి శ్రీను, త్రివిక్రమ్... అందరూ మీరు మంచి శ్రోత అని చెబుతుంటారు. వినడం కూడా ఓ కళే అని అంటుంటారు.

**-పాటల విషయంలో దర్శకుల సలహాల్ని పాటిస్తారా? మీ స్వంత నిర?యాలను అనుసరిస్తారా ?**

సాధారణంగా దర్శకులు కథలను సిద్ధం చేసినప్పుడే పాటల స్థానాన్ని నిర?యిస్తుంటారు. కొన్నిసార్లు నేను సందరానుసారం ఎక్కడ పాటలు ఉంటే బాగుంటాయో చెబుతుంటాను. నా ద ృష్టిలో అవసరమైన చోట పాట పెట్టడం ఎంత ముఖ్యమో, అనవసరమైన చోట పాట రాకుండా చూడటం అంతే ముఖ్యం.

**-చిన్న సినిమాలకు దూరంగా ఉంటున్నారెందుకని?**

కుమారి 21ఎఫ్, నేను లోకల్ చిన్న సినిమాలే. వాటికి పనిచేశాను. నా ద ృష్టిలో చిన్న, పెద్దా అనే భేదాలేవి లేవు. రెండింటిని ఒకేలా భావించి కష్టపడతాను.

**-పాటలు రాయాలనే సూర్తి మీకు ఎక్కడ నుంచి వచ్చింది?**

ప్రత్యేకంగా పాటలు రాయాలని నేనెప్పుడు అనుకోలేదు. అనుకోకుండా అలా చేయాల్సివచ్చింది. ఖైదీ నంబర్ 150లో అమ్మడు కుమ్ముడు పల్లవి పూర్తిచేసిన తర్వాత చరణాల్ని వేరే వారితో రాయించాలని ప్రయత్నించాను.

కానీ కుదరలేదు. దాంతో వేరే దారి లేక 45 నిమిషాల్లో ఆ పాట పూర్తిచేశాను. చిరంజీవి ఆ పాట విని ఇరగదీశావ్ అన్నారు. సింగిల్స్ ట్రెండ్ ఆ పాటతోనే మొదలైంది. నా ఆలోచన నచ్చి చిరంజీవి ప్రోత్సహించారు



## భయ పెట్టడం మాకూ తెలుసు...

సూపర్‌స్టార్ మహేష్, ఎ.ఆర్.మురుగదాస్ కాంబినేషన్‌లో ఠాగూర్ మధు సమర్పణలో ఎన్.వి.ఆర్. సినిమా ఎల్‌ఎల్‌పి, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఎన్.వి.ప్రసాద్ నిర్మిస్తున్న భారీ చిత్రం 'స్పెడర్'. ఆగస్ట్ 9 మహేష్ పుట్టినరోజు సందరరేగా 'స్పైడర్' కొత్త టీజర్‌ను విడుదల చేశారు. సూపర్‌స్టార్ మహేష్, రకుల్ ప్రీత్ సింగ్, ఎస్.జె.సూర్య తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మహేష్ బాబు ఇంటలిజెన్స్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. ప్రజల ప్రాణాలు బలిగొంటూ వారిలో భయాన్ని పుట్టిస్తున్న ఓ రాక్షసుడి ఆట కట్టించే పాత్రలో మహేష్ బాబు కనిపిస్తారని తెలుస్తోంది. మహేష్ బాబు ఈ మూవీలో గత చిత్రాలకంటే స్టైలిష్ గా కనిపించబోతున్నారు. దర్శకుడు మురుగదాస్ తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని సరికొత్తగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో ఎస్.జె సూర్య నటిస్తున్నారు. ఇప్పటి వరకు దర్శకుడిగా, మామూలు నటుడిగా అందరికీ సుపరిచితమైన ఎస్.జె. సూర్య.... ఈ చిత్రంలో భయంకరమైన విలన్ గా కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో మహేష్ బాబు సరసన రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తోంది. ఇద్దరి మధ్య జరిగే రొమాన్స్ ప్రేక్షకులను మరింత ఎంటర్టైన్ చేయనుంది. ఈ చిత్రంలో రకుల్ జర్నలిస్టు పాత్రలో నటిస్తోంది. ఈ సందర్భంగా నిర్మాత ఎన్.వి.ప్రసాద్ మాట్లాడుతూ

- ''ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌కి రికార్డు స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. ఆగస్ట్ 9 మా హీరో మహేష్ పుట్టినరోజు సందరరేగా మరో టీజర్ విడుదల చేశాం. ఒక్క పాట మినహా షూటింగ్ పూర్తయింది. ఈ ఒక్క పాట చిత్రీకరణ ఆగస్ట్ 23 వరకు జరుగుతుంది. దీంతో టోటల్‌గా షూటింగ్ పార్ట్ పూర్తవుతుంది. ఆల్‌రెడీ డబ్బింగ్, రీకార్డింగ్ జరుగుతోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి దసరా కానుకగా సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా 'స్పైడర్' చిత్రాన్ని విడుదల చేస్తున్నాం'' అన్నారు.



## రానాని నేను కొట్టలేదు: దర్శకుడు తేజా



తేజ ఓ పదేళ్ళ కిందట టాలీవుడ్ లో ఒక యువసంచలనం.ప్రతీ సినిమా లోకి కొత్త వాళ్ళని తెచ్చేయటం ఆ ఒక్క సినిమాతో వాళ్ళని ఓవర్నైట్ స్టార్ చేసేయటం, నితిన్, ఉదయ్ కిరణ్, సదాఫ్, అనిత ఇలా చాలామందినే తెరమీదకి తెచ్చాడు తేజ... తర్వాత ఆ స్టార్ డం ని నిలబెట్టుకోవటం లో వాళ్ళు తడబడ్డారు కానీ ఒకే ఒక్క సినిమాతో వాళ్ళకి ఎక్కడ లేని క్రేజ్ తీసుకువచ్చింది తేజా అంటం లో ఏ సందేహమూ లేదు. అయితే వచ్చినవాళ్ళంతా కొత్తవాళ్ళే కాబట్టి., వాళ్ళనుంచి నటన రాబట్టటానికి కాస్త కఠినంగానే ఉండేవాడు తేజా... ఒక్కోసారి సెట్స్ మీద హీరో, హీరోయిన్, జూనియర్ ఆర్టిస్ట్ అనే తేడాకూడా చూడకుండా కొట్టేవాడన్నది చాలామందే చెప్పుకున్నారు. ఆ తర్వాత తేజా వెనకబడ్డాడు... నెమ్మదిగా అసలు తేజా సినిమా తీస్తున్నాడూ అంటే "అలాగా.." అని వదిలేసేంత లైట్ తీస్కున్నారు. అయితే ఇప్పుడు మళ్ళీ ఒక సెన్సేషన్ తో వచ్చాడు. రానా లాంటి హీరో తో తేజా సినిమా అనగానే ఎక్కువమంది ఆలోచించింది ఇదే. రానా మీదకి కూదా తేజా అదేకోపం చూపిస్తాడా అన్నదే ఎక్కువమంది అనుకున్నది.... అదే విశయాన్ని ఈ మధ్య ప్రస్తావించినప్పుడు ఇలా చెప్పాడు తేజా

"రానా చాలా ఇంటెలిజెంట్ యాక్టర్. ఏదైనా ఒక సీన్ గురించి చెప్తే రాత్రంతా దాని గురించే ఆలోచిస్తూ పొద్దున్నే ఆ సన్నివేశానికి ఎలా బిహేవ్ చేయాలో సరిగ్గా అలాగే నటిస్తూ అదే యాటిట్యూడ్ చూపిస్తాడు. అలాంటి నటులు అరుదనే చెప్పాలి. సెట్ లో రానాలా కాకుండా జోగేంద్రలా బిహేవ్ చేసేవాడు. రానాలో ఆ ఇంటెలిజెంట్ యాక్టింగ్ నాకు బాగా నచ్చింది''. ఇంత తెలివైన నటుడిపై చేయిచేసుకునేంత అవసరం ఎవరికీ ఉండదంటున్నాడు తేజ. కెరీర్ లో చాలాంది కొత్త హీరోలతో వర్క్ చేశాడు తేజ. ఉదయ్ కిరణ్, తేజ లాంటి నటుల్ని పరిచయం చేసిన ఈ దర్శకుడు వాళ్లను కొట్టినా.. వాళ్లు పరిశ్రమకు కొత్త కాబట్టి నడిచిపోయింది. కానీ రానా అలా కాదు. ఈ సినిమా కంటే ముందు బాహుబలి-2 లాంటి భారీ విజయం అతడి చేతిలో ఉంది. దీన్ని పక్కనపెడితే సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ అధినేత సురేష్ బాబు తనయుడు రానా. ఇంత బ్యాక్ గ్రౌండ్ ఉన్న హీరోపై చేయి చేసుకుంటే ఏమౌతుందో తేజకు తెలియంది కాదు.

## తరువాత నువ్వే!



ఆది కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రానికి నెక్స్ట్ నువ్వే అనే టైటిల్‌ను ఖరారు చేశారు. పి. ప్రభాకర్ దర్శకుడు. వైభవి, రష్మీ కథానాయికలుగా నటిస్తున్నారు. వి4 మూవీస్ పతాకంపై బన్ని వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను ఇటీవల విడుదల చేశారు. ఈ సందరరేగా నిర్మాత మాట్లాడుతూ హిలేరియస్ కామెడీ థ్రిల్లర్‌గా సరికొత్త నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ఈ సినిమా ద్వారా బుల్లితెరపై మంచి విజయాల్ని సొంతం చేసుకున్న ప్రభాకర్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నాం. కాన్సెప్ట్ ప్రధానంగా సాగుతుంది. ఆది పాత్ర చిత్రణ కొత్తగా వుంటుంది. ఆయన కెరీర్‌లోనే విభిన్నమైన సినిమా అవుతుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి చిత్రాన్ని విజయదశమికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. అవసరాల శ్రీనివాస్, బ్రహ్మాజీ, జయప్రకాష్‌రెడ్డి, ప ృథ్వీ, ఎల్.బి.శ్రీరామ్, రఘుబాబు, పోసాని క ృష?మురళి తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి పాటలు: కె.కె.సాగర్, ఛాయాగ్రహణం: కార్తిక్ పళని.



## హవ్వా ఈషా..!! ఏందీ వేశం

ఇప్పుడిప్పుడే బాలీవుడ్లో నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్న హీరోయిన్ ఇషా గుప్తా అందాల ఆరబోత విషయంలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఓ వైపు సినిమాల్లో...మరో వైపు మేగజైన్ల కోసం ఫోటో షూట్లలో హాట్ అండ్ సెక్సీ దర్శనమిస్తూ.....అందాలను ఆరాధించే వారిని తన అభిమానులుగా మార్చుకుంటోంది. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న ఇషా గుప్తా మిస్ ఫోటోజెనిక్ అవార్డు గెలచుకుంది. ఇమ్రాన్ హస్మి హీరోగా వచ్చిన 'జన్నత్-2' చిత్రం ద్వారా బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. సెక్సీ ఫిగర్ కలిగి ఉండటంతో తొలి సినిమాతోనే అందం పరంగా అందరి చూపులను ఆకట్టుకుంది. అంతే కాకుండా మోస్ట్ డిజైరబుల్ ఉమెన్‌గా కంట్రీలో మోస్ట్ హాటెస్ట్ గర్ల్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాదు ఆ మధ్య హీరో హ ృతిక్ రోషన్‌తో ఎఫైర్ ఉన్నట్లు వార్తల్లోకి ఎక్కింది. ఈ వార్తలపై ఆమె స్పందిస్తూ...'నా జీవితంలో హ ృతిక్‌ని రెండు సార్లు మాత్రమే కలిసాను. తనితో ఎఫైర్ లేదు' అని స్పష్టం చేసింది. అవన్నీ పక్కన పెడితే కొంతమంది పేరు కోసం.. కొంతమంది బ్రేక్ కోసం.. మరికొంత మంది మ్యాగజైన్ల ఆఫర్ చేసే రెమ్యూనరేషన్ కోసం.. న్యూడ్ గా కూడా ఫోజులిస్తారు. అదిగో ఇప్పుడు మాజీ మిస్సిండియా ఈషా గుప్తా అలాగే చేస్తోంది. ఆల్రెడీ మనకు ఓసారి తాను త్వరలో చూపబోయే ఆ న్యూడ్ టచ్ ఎలా ఉండబోతుందో టేస్ట్ చూపించింది కూడాను. ఇప్పుడు ఆ టేస్టును ఇంకాస్త గట్టి డోసుగా ఇచ్చేసింది. ఫొటోషూట్ కోసం దాదాపు నగ్నంగా మారిన ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇషా గుప్తా....అందాల ఆరబోత విషయంలో బాలీవుడ్లో ఇపుడు ఓ సంచలనం. హాలీవుడ్ స్టార్ ఏంజలీనా పోలికతో ఉండే ఈ బ్యూటీ తన సెక్సీ నెస్‌తో సెగలు రేపుతోంది.ప్రస్తుతం బాలీవుడ్ లో బాద్షాహో సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్న ఈషా.. ఆ సినిమాలో సెకండ్ లీడ్ గా నటించింది. ఇక తెలుగులో సచిన్ జోషి సరసన వీడెవడు సినిమాలో అమ్మడు హీరోయిన్ గా కనువిందు చేయనుంది.

# డిప్యూటీ కలెక్టర్‌గా సింధు



విజయవాడ: బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న ఏపీ భూ పరిపాలన (సీసీఎల్‌ఏ) కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న సింధు ఉద్యోగంలో చేరుతున్నట్లు సీసీఎల్‌ఏ ప్రధాన కమిషనర్ పునేఠాకు రిపోర్ట్ చేశారు. ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన సింధుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆమెను డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియామక పత్రాన్ని అందజేశారు.

# ఆటోడ్రైవర్ల ముసుగులో అరాచకాలు

**ప్రయాణికులను దోచుకుంటున్న రెండు ముఠాల ఆటకట్టు**



విజయవాడ : షాపింగ్‌కు సర్వీస్ ఆటోలో వెళుతున్నారా..? కాస్తంత దూరం వెళ్లిన తరువాత మరికొందరు ప్రయాణికులు అందులోకి వస్తారు. డ్రైవరు పక్కన మరో ప్రయాణికుడు ఉంటాడు. మరి కొద్దిదూరం వెళ్లగానే పోలీసులు కేసులు రాస్తున్నారంటూ డ్రైవరు పక్కనున్న వ్యక్తి వెనుక సీటులోకి వస్తాడు. ఆటోలో మీ చుట్టూ ప్రయాణికులే. కాస్తంత ఇరుకుగా ఉంటుంది. కొద్ది దూరం వెళ్లగానే ఆటో ఆగిపోతుంది. మీతో పాటు ప్రయాణికులను దింపేసి ఆటో అక్కడ నుంచి వెళ్లిపోతుంది. తరువాత మీ జేబు చూసుకొంటే అంతా ఖాళీ.. కత్తిరించి ఉంటుంది. చుట్టుపక్కల గమనిస్తే మీతో పాటు దిగిన ప్రయాణికులు కనిపించరు. అంతా నాటకీయంగా జరుగుతుంది.. జేబు కత్తిరించారంటూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తారు. ఇక్కడ తెలియందేమిటంటే తనతోపాటు దిగిన ప్రయాణికుల అంతా జేబుదొంగలే. వారితో ఆటోడ్రైవరుకు సంబంధం ఉంటుంది. ఈ తరహాలో ప్రయాణికుల జేబులను గుల్ల చేస్తున్న రెండు ముఠాల ఆటను సీసీఎస్ పోలీసులు కట్టించారు. ఆటో డ్రైవర్ల ముసుగులో నేరాలకు పాల్పడుతున్న 8 మంది నిందితుల వివరాలను విజయవాడ సూర్యారావుపేటలోని డీసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డీసీపీ కాంతిరాణాటాటా వెల్లడించారు. జక్కంపూడికి చెందిన చెల్లా నాంచారయ్య (28), వాంబేకాలనీకి చెందిన నబ్బా సింహాచలం (22), తమ్మిశెట్టి తిరుపతిరావు (22), గుంటూరుకు చెందిన పానుగంటి వెంకటేశ్వరరావు (27)లు స్నేహితులు. పాత నేరస్థులైన వీరు ఒక ముఠాగా ఏర్పడి సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. ఆటోను అద్దెకు తీసుకుని ప్రయాణికులను ఎక్కించుకుంటారు. ఒకరు ఆటో నడుపుతుండగా మిగతా వారు ఏమీ తెలియనట్లు సాధారణ ప్రయాణికుల్లా కూర్చుని తోటి ప్రయాణికుల జేబులను కత్తిరిస్తారు. బంగారు, సెల్‌ఫోన్లు, నగదు చోరీ చేస్తారు. ఇలా వీరు నగరంలో ఏడు నేరాలకు పాల్పడ్డారు. వీరి వద్ద నుంచి రూ.80వేల నగదు, 16 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

# ధోనీ, కోహ్లీ వల్లే అగ్రస్థానం



దిల్లీ: ఐసీసీ తాజాగా ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాడు రవీంద్ర జడేజా బౌలర్, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఎప్పట్నుంచో ప్రథమ స్థానంలో ఉన్న జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కి చెందిన షకీబ్ అల్ హసన్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

ఈ సందర్భంగా పలువురు సోషల్ మీడియా ద్వారా జడేజాకి అభినందనలు తెలిపారు. ట్విటర్ వేదికగా కెప్టెన్ కోహ్లీ శుభాకాంక్షలు తెలిపాడు. అనంతరం జడేజా ట్విటర్ ద్వారా ఒక ఫొటోని పంచుకుని అభిమానులకు, కుటుంబసభ్యులకు, బీసీసీఐ, ఐసీసీ, టీమిండియాకి ధన్యవాదాలు తెలిపాడు. ధోనీ, కోహ్లీ వల్లే నేను టెస్టుల్లో బౌలింగ్, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోగలిగాను అని పేర్కొన్నాడు.

భారత్-శ్రీలంక మధ్య చివరి టెస్టు ఈ నెల 12న ప్రారంభంకానుంది. ఐసీసీ విధించిన సస్పెన్షన్ కారణంగా జడేజా ఈ మ్యాచ్‌కి దూరమైన సంగతి తెలిసిందే.

# విద్యాధికుడు, వినయశీలుడు మాధవ్

- విద్యార్థి దశనుంచే ఉద్యమాలస్ఫూర్తి ప్రదాత
- తండ్రి అడుగుజాడలే తన రాజకీయాలకు ఒరవడి
- ఉత్తరాంధ్ర సంస్కృతి పరిరక్షణ కృషీవలుడు
- విద్యార్థి నాయకుడి నుంచి ఎమ్మెల్సీ వరకు మాధవ్ ప్రస్థానం



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఎన్నికైన పోకాల వంశీ నాగేంద్ర మాధవ్ (పివిఎన్ మాధవ్) మాజీ రాజకీయ నాయకుడు, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అయిన పి.వి. చలపతిరావు పెద్ద కుమారుడు. మాధవ్ నిజాయితీకి, నిబద్ధతకు, కష్టపడే తత్వానికి మారుపేరుగా చిన్ననాటి నుంచే ఎదిగారు. చిన్నతనం నుంచే ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో చాలా చురుకుగా ఉండేవారు. విద్యార్థి దశనుంచే ఆయన అనేక సామాజిక, రాజకీయ కార్యక్రమాలు, ర్యాలీలు మరియు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనే వారు. ఏబీవీపీలో కూడా ఆయన పలు కీలక పదవులు నిర్వహించి వివేక్ 93, సీయల్ 94, చలో టీన్‌బిగా 94, నేతాజీ 96, అల్లూరి 96 తదితర కార్యక్రమాలను కళాశాల విద్యార్థులను చైతన్యపరిచి నిర్వహించారు. పలు నిర్మాణాత్మక కార్యక్రమాలలో పాల్గొనటంతో పాటు కార్పొరేట్ విద్య మరియు కళాశాల కాపిటేషన్ ఫీజులు తదితరములపై ర్యాలీలను కూడా నిర్వహించారు. ఆకస్మికంగా సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను సందర్శించి అక్కడి సౌకర్యాలను మెరుగుపరచేందుకు కృషి చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకోసం పలు ఉద్యమాలు చేపట్టారు. ఉద్యమాల నిర్వహణలో భాగంగా పలు లాఠీచార్జిలకు గురవ్వడమే కాకుండా అరెస్టు కాబడి జైళ్లకు తరలించబడ్డారు. విద్యార్థి రాజకీయాలలో క్రియాశీలకంగా ఉంటూ ఉన్నత విద్యలో కూడా ఈయన రాణించారు. గుడిలోవ విజ్ఞాన విహార్‌లో 10వ తరగతి, శ్రీ కృష్ణా విద్యామందిర్‌లో 12వ తరగతి పూర్తి చేశారు. డాక్టర్ విఎస్ కృష్ణ కాలేజీలో బికాం., చేస్తూనే ఆయన ఎఐసిడబ్ల్యుఎఐను పూర్తి చేశారు. తరువాత ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి ఎంబిఎ చదివారు. పీజీ డీసీఎస్ మరియు పిజిడిఎఎస్ కోర్సులను ఏకకాలంలో పూర్తి చేశారు. విద్యాభ్యాసం తరువాత ఆయన సామాజిక నాయకుడిగా స్వదేశీ జాగరణ్ మంచ్‌లో ఫుల్ టైం కార్యకర్తగా చేరి ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్ తదితర నగరాలలో పని చేశారు. ముంబయిలో ఉన్న సమయంలో అతను సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు ప్రమోద్ మహాజన్ తరపున కూడా పని చేశారు. 2002లో నిర్వహించిన స్వదేశీ సందేశ్ యాత్ర కార్యక్రమంలో ఆయన మన రాష్ట్రం తరఫున కన్వీనర్‌గా వ్యవహరించి 25 రోజులపాటు రాష్ట్రం మొత్తం పర్యటించారు. 2005లో వందేమాతర ఉద్యమం 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా **'వందేళ్ల వందేమాతరం'** పేరున సోంపేట నుంచి తిరుపతి వరకు పలు ప్రజా సమావేశాలను, దేశభక్తి కార్యక్రమాలు, బహిరంగ సభలను నిర్వహించారు. 2003లో రాజకీయాలలో క్రియాశీలకంగా ప్రవేశించి భారతీయ జనతా యువ మోర్చాతో ముఖ్యమైన సభ్యులుగా వ్యవహరించారు. అప్పటి నుంచి 2007 వరకు బిజెవైఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించి బిజెపియొక్క యువ విభాగానికి చెందిన బిజెవైఎంను బలోపేతం చేసేందుకు కృషి చేశారు 2006లో మాధవ్ బిజెవైఎం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులై 2010 వరకు కొనసాగారు. ఆ సమయంలో ఆయన గోదావరి జలాలు, సామాజిక సంక్షేమ హాస్టళ్లు మరియు ఎస్సీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్పులకై పోరాడారు. అనేక ర్యాలీలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. 2010 నుండి 2013 వరకు ఆయన బిజెవైఎం జాతీయ కార్యదర్శిగా పని చేశారు. విశాఖపట్నం ప్రాంతీయ రాజకీయాలలో కూడా ఆయన పలుకీలక పాత్రలు పోషించి వుడా వేలములు, యారాడ కొండ, గంగవరం



ప్రాంతంలో భూ ఆక్రమణలు, దిబ్బపాలెం వాసుల స్థాన చలన సమస్యలు, ద్రవ్యోల్బణం, విశాఖకు ప్రత్యేక రైలు, భూ పట్టాల పంపిణీ, లోఓల్టేజి సమస్యలు, అక్రమ పార్కింగ్ ఫీజుల వసూళ్లు, ఎస్ఇజెడ్ సమస్యలు, కోస్టల్ కారిడార్‌కు వ్యతిరేకంగా పలు పట్టణ, గ్రామీణ సమస్యలపై పోరాడారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా విశాఖ నార్త్ నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2010 జనవరి 26న లాల్‌చౌక్, శ్రీనగర్‌లో జాతీయ జెండాను ఎగుర వేసేందుకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. 2011 ఆగస్టు 9న రామ్‌లీలా మైదాన్ వద్ద లంచానికి వ్యతిరేకంగా ర్యాలీని నిర్వహించారు. 1962 చైనా యుద్ధంనకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2012 డిసెంబర్‌లో షాహిద్ శ్రద్ధాంజలి యాత్రను చైనా సరిహద్దుల్లో 15 రోజుల పాటు చేపట్టారు. పోలవరం డ్యామ్ సమస్యపై ఉద్యమించారు. రాష్ట్ర విభజన సమయంలో సమైక్యాంధ్రప్రదేశ్ కోసం పోరాడారు. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ కోసం కూడా ఆయన పోరాడారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బిజెపి తరఫున పలు శిక్షణా కార్యక్రమాలను చేపట్టారు. ఆయన 100కు పైగా సెమినార్లు, నైపుణ్యాభివృద్ధి మరియు కెరీర్ కౌన్సెలింగ్ కార్యక్రమాలను ప్రజాప్రయోజనార్థం నిర్వహించారు.

ప్రస్తుతం ఆయన కోరమండల్ ఫెర్టిలైజర్స్ వర్కర్స్ యూనియన్ (సిఎఫ్ఎల్) గౌరవ అధ్యక్షునిగా, ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియాకు విశాఖపట్నం ఛాప్టర్‌కు చైర్మన్‌గా, బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మరియు బిజెపి శిక్షణా కార్యక్రమాల ఇన్‌ఛార్జి, అల్లూరి స్ఫూర్తి పరిరక్షణా సమితి, వివేక్ భారతి, నీలా సొసైటీ (రసాయనికి ఉత్పత్తుల మార్కెటింగ్ మరియు ప్రమోషన్) లకు ఫౌండర్, గుడిలోవ విజ్ఞాన విహార్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, ఉత్తరాంధ్ర సంస్కృతి పరిరక్షణ వేదిక సభ్యులుగా పలు పదవులనలంకరించారు.

## ఎలాంటి సవాళ్లకైనా సైన్యం సిద్ధం: జైట్లీ

దిల్లీ: డోక్లాంలో చైనాతో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో కేంద్ర రక్షణ, ఆర్థికశాఖ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ సైన్యం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. పొరుగు దేశాల నుంచి ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే సత్తా భారత్‌కు ఉందని స్పష్టంచేశారు. దశాబ్దాలుగా దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతోం దన్నారు. 1962లో చైనాతో యుద్ధం తర్వాత దేశ సైన్యం నిరంతరం సిద్ధంగా ఉండాలనే పాఠాన్ని నేర్చుకుందన్నారు.






# చైనాలో భారీ భూకంపం



బీజింగ్: చైనాలోని జింజియాంగ్ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించింది. భూకంపలేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. చైనా సరిహద్దు దేశమైన కజకిస్థాన్‌లో కూడా భూప్రకంపనలు నమోదయ్యాయి. మంగళవారం రాత్రి సుచువాన్ ప్రాంతంలో 7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపంలో సుమారు 13 మందికి మృతి చెందినట్లు భావిస్తున్నారు. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 30 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చైనా మీడియా వర్గాలు వెల్లడించాయి.

**ప్రకృతి అందాల్లో బందీలుగా వందలమంది..**

ప్రకృతి అందాలకు సిచువాన్ ప్రావిన్స్ ప్రసిద్ధి చెందింది. ఇక్కడ వివిధ వర్ణాల్లో కనువిందు చేసే సరస్సు అందాలను వీక్షించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు తరలి వస్తుంటారు. భూకంపం సంభవించినప్పుడు ఈ ప్రాంతంలో 38,000 మంది పర్యాటకులు ఉన్నట్లు సమాచారం.

మరోపక్క విద్యుత్ లేకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిగా మారిందని ప్రత్యక్షసాక్షులు పేర్కొన్నారు. 600 మంది అగ్నిమాపక సిబ్బంది, సైనికులు ఘటనాస్థలాలకు చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు చికిత్స నిమిత్తం తరలించారు. అదీకాకుండా ఇటీవల చైనాలో భారీ వర్షాలు కురిసి సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్డూ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోయారు.

**2008లో ఇక్కడే 70,000 మంది బలి..**

సిచువాన్ ప్రాంతంలో 2008లో 8 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ విపత్తులో దాదాపు 70,000 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనా చరిత్రలోనే అత్యంత విషాదకరమైన భూకంపాల్లో ఒకటిగా దీనిని భావిస్తారు.



## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



హైదరాబాద్: మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ పిలుపు నిచ్చారు. రంగారెడ్డి జిల్లా గండిపేట లోని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అకున్ సబర్వాల్ మత్తుమందుల వల్ల కలిగే అనర్థాల వల్ల యువత ఏ విధంగా నాశనమవుతుందో విలువైన సూచనలు, సలహాలు అందించారు. మాదకద్రవ్యాలకు యువత విద్యార్థి లోకం దూరంగా ఉండేందుకు వారిలో అవగాహన కల్పిస్తున్నట్లు అకున్ తెలిపారు.



Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ★ e-mail: vijayabhanudaily@gmail.com